ప్రజాశక్తి
మంగళవారం 20 డిసెంబర్ 2022
5
కర్నూలు



జంట మహిళల హత్య
నిందితులను శిక్షించాలి

- కలెక్టరేట్ ఎదుట ప్రజా సంఘాల ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో ఐదు రోజుల క్రితం రేణుక, రామేశ్వరిలను అతి కిరాతకంగా చంపిన మామ, భర్తలను కఠినంగా శిక్షించాలని ప్రజాసంఘాల నేతలు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట గాంధీ విగ్రహం సమీపంలో బాధిత కుటుంబ సభ్యులతో కలిసి ప్రజాసంఘాలు ధర్నా నిర్వహించాయి. ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు కుమార్ అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రామిక మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పి.నిర్మల, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఆనంద్‌బాబు, ఎంఎస్‌పి నాయకురాలు బేబీ, సరస్వతి, కళాకారుడు విజయ్, కెజిబిఎస్ జిల్లా కార్యదర్శి ఎన్‌జి.కృష్ణ పాల్గొని మాట్లాడారు. మహిళల పట్ల జరుగుతున్న నేరాలు రోజుకో రూపం మార్చుకుంటూ కొనసాగుతూనే ఉన్నాయన్నారు. నిర్భయ, దిశ చట్టాలు ఎన్ని వచ్చినా.. మహిళల పట్ల జరుగుతున్న అకృత్యాలకు అడ్డుకట్ట వేయలేకపోతున్నాయన్నారు. వీటికి కారణం డబ్బు, అధికార బలం, అంగ బలం తోడై బాధిత కుటుంబాలను భయపెట్టి నేరస్తులు యథేచ్ఛగా బయటికి వస్తున్నారన్నారు. అదనపు కట్నాలు, అనుమానాలతో జరిగేటటువంటి హత్యలకు తోడు మూర్ఖపు మూఢనమ్మకాల వల్ల కూడా జరుగుతున్నాయన్నారు. హత్య జరిగి ఆరు రోజులు గడవకముందే అధికారిక భేరసారాలు చేస్తున్నారనే గుసగుసలు వినపడుతున్నాయంటే, ఇంతకంటే దుర్మార్గం వేరే లేదన్నారు. న్యాయవాదులు సైతం ఇలాంటి కేసుల్లో జోక్యం చేసుకోకుండా బెయిల్ రాకుండా మానవత్వంతో చూడాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముద్దాయిలను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు ధైర్యం నింపేలా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పిలు గ్రామాలను సందర్శించి వారికి భరోసానివ్వాలన్నారు. ధర్నా కార్యక్రమంలో రేణుక, రామేశ్వరి ల తల్లిదండ్రులు, నన్నూరు, లక్ష్మీపురం, గుడిపాడు గ్రామాల నుండి ప్రజలు సంఘీభావంగా పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

కానరాని రైల్వే అభివృద్ధి..

- కలగానే కొత్త లైన్లు
- నేడు రైల్వే జిఎం పర్యటన

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఉమ్మడి కర్నూలు జిల్లాలో రైల్వే అభివృద్ధి కనిపించడం లేదు. కొత్త రైల్వే లైన్లు, పాత రైల్వే లైన్ల ఆధునీకరణ కలగానే మిగిలిపోతున్నాయి. మంగళవారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ కర్నూలులో పర్యటించనున్న నేపథ్యంలో జిల్లాలో కొరవడిన రైల్వే అభివృద్ధిపై కథనం...

రైల్వే ప్రాజెక్టులపై కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తోంది. పాత ప్రాజెక్టులకు నిధులు విడుదల చేయకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదు. కొత్త ప్రాజెక్టులను మంజూరు చేయడం లేదు. రైలు సదుపాయం సరిగ్గా లేని నగరంగా కర్నూలు సిటీ రైల్వే స్టేషన్ మిగిలిపోయింది. కర్నూలు సిటీ రైల్వే స్టేషన్ నుంచి విజయవాడ మీదుగా మచిలీపట్నం వరకూ రైలు ఉన్నప్పటికీ అది రెండు రోజులకు ఒకసారి నడుస్తోంది. దాన్ని రోజూ నడపాలన్న డిమాండ్ ప్రజల నుంచి వ్యక్తం అవుతోంది. ప్రస్తుతం ఆ రైలు స్పెషల్ రైలు పేరుతో ఉంది. దాన్ని ఎక్స్‌ప్రెస్‌గా మార్చితే సామాన్యులకు కూడా అందుబాటులో ఉంటుంది. కాచిగూడ నుంచి గుంటూరుకు నడిచే ఎక్స్‌ప్రెస్ రైలును విజయవాడ వరకూ పొడిగించాలని ప్రజల నుంచి డిమాండ్ వ్యక్తం అవుతోంది. కర్నూలు నుంచి నంద్యాలకు వెళ్లాలంటే డోన్ మీదుగా వెళ్లాల్సి వస్తుండటంతో సమయం ఎక్కువ పడుతోంది. కర్నూలు నుంచి ఓర్వకల్లు, పాణ్యం మీదుగా నంద్యాలకు కొత్తగా రైల్వే లైన్ వేస్తే ప్రయాణ సమయం తగ్గిపోనుంది. వాటితో పాటు జిల్లాలోని పుణ్యక్షేత్రాలను కలిపేలా మంత్రాలయం - కర్నూలు - శ్రీశైలం కొత్త రైల్వే లైన్ ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఎన్నో ఏళ్లుగా ఉంది. వీటిపై అధికారులు శ్రద్ధ పెడితే జిల్లాలో రైల్వే అభివృద్ధి కనిపించే అవకాశం ఉంది. వాటితో పాటు రైళ్లలో ప్రయాణించే వివిధ వర్గాల వారికి రైల్వే అందించే రాయితీలను గాలికి వదిలేశారు. గతంలో 60 ఏళ్లు దాటిన ప్రయాణికులకు రైళ్లలో 50 శాతం రాయితీ ఉండగా ఆ వయస్సును 70 ఏళ్లకు పెంచారు. జర్నలిస్టులకు సంబంధించి రైలు ప్రయాణంలో ఉన్న రాయితీని పూర్తిగా ఎత్తేశారు.

సాగని కోచ్ ఫ్యాక్టరీ..

కర్నూలు సమీపంలో ఏర్పాటు చేయనున్న రైల్వే కోచ్ తయారీ ఫ్యాక్టరీ పనులు ముందుకు సాగడం లేదు. మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని ఆలంపూర్ రోడ్లు, కర్నూలు జిల్లా పరిధిలోని ఇ.తాండ్రపాడు, పంచలింగాల పరిధిలో ఈ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. రూ.562 కోట్లతో 123 ఎకరాల్లో దాని ఏర్పాటు పనులను ప్రారంభించారు. 2020-21 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం రూ.30 కోట్లను దాని కోసం కేటాయించింది. ఈ ఏడాది రూ.58 కోట్లను కేంద్ర బడ్జెట్‌లో కేటాయించారు. అవసరమైన స్థాయిలో నిధులు కేటాయించకపోవడంతో ఈ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు ముందుకు సాగడం లేదు. కేవలం షెడ్లు మాత్రమే దర్శనమిస్తున్నాయి. ఈ ఫ్యాక్టరీ పూర్తయితే నెలకు 50 రైల్ కోచ్‌లను తయారు చేసే అవకాశం ఉంటుంది. ఆ ఫ్యాక్టరీ వల్ల వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. ఆ పరిశ్రమ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయక పోవడంతో ఆ వైపుగా అడుగులు పడటం లేదు.



వినియోగదారుల సంరక్షణ చట్టంపై అవగాహన అవసరం

- ర్యాలీని ప్రారంభించిన జెసి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

వినియోగదారుల సంరక్షణ చట్టం పట్ల పూర్తి స్థాయి అవగాహన పెంచుకొని చైతన్యంతో మెలగాలని జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జాతీయ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో కెవిఆర్ మహిళా కళాశాల నుంచి రాజ్ విహార్ వరకు నిర్వహించిన ర్యాలీని జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా వినియోగదారులను చైతన్య పరచడానికి పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించి వినియోగదారులకు అవగాహన కల్పించామన్నారు. వినియోగదారుల రక్షణ చట్టంను, వినియోగదారుల హక్కులను సంరక్షించే ఉద్దేశ్యంతో వారి హక్కులను కాపాడటం కోసం ఈ చట్టం రూపొందించారన్నారు. జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షులు కిషోర్ కుమార్, సభ్యులు నారాయణ రెడ్డి, నజీం కౌసర్, డిఎస్‌ఒ రాజారఘువీర్, సహాయ పౌర సరఫరాల శాఖ అధికారి రామాంజనేయ రెడ్డి, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం ఇంఛార్జి నదీం హుస్సేన్, కెవిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరా శాంతి, ప్రొఫెసర్ శోభ, విద్యార్థులు పాల్గొన్నారు.



జాతీయ వినియోగదారుల వారోత్సవాల ర్యాలీని ప్రారంభిస్తున్న జెసి



ధర్నా నిర్వహిస్తున్న సర్పంచుల సంఘం నాయకులు

పంచాయతీ తీర్మానాలు ఉంటేనే అనుమతించాలి

- జిఒ 123ను అమలుకు ఆదేశాలివ్వండి
- సర్పంచుల సంఘం వినతి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

'గడపగడపకు మన ప్రభుత్వం'లో గుర్తించిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి కలెక్టర్‌కు పంపే ప్రతిపాదనల విషయంలో ఆయా గ్రామ పంచాయతీల తీర్మానాలుంటేనే అనుమతి ఇవ్వాలని కోడుమూరు నియోజకవర్గ గ్రామ సర్పంచుల సంఘం నాయకులు పలువురు కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో సంఘం ఆధ్వర్యంలో సంఘం గౌరవాధ్యక్షులు వెంకటేశ్వర్లు అధ్యక్షులు జయన్న ట్రెజరర్ గిడ్డయ్య, పసుపుల నాయకుడు దస్తగిరి, బాలపీర, కృష్ణ మాధవి, నాగేంద్ర నాయుడు, మాధవస్వామి, ఈశ్వరయ్య, నయోమి సురేష్ తోపాటు పలువురు సర్పంచులు జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావును కలిసి వినతి పత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ఆగస్టు 17న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి సంబంధించి జిఒఆర్ టి నెంబర్ 123 ను ప్లానింగ్ శాఖ విడుదల చేసిందన్నారు. దీన్ని అనుసరించి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ లేదా ఎంపిడిఒ లేదా మండల లెవెల్ అధికారులు గ్రామ వార్డు సచివాలయాలు పర్యటించి, అక్కడ వారి దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కారం కోసం నోడల్ అధికారి ఎంపిడిఒ ద్వారా జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలను పంపించాల్సి ఉంటుందన్నారు. అందుకోసం జీవోను అనుసరించి తప్పనిసరిగా గ్రామ పంచాయతీల తీర్మానం తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. జిల్లా కలెక్టర్ నుండి పరిపాలన అనుమతులు పొందిన తర్వాత కూడా ఎప్పటిలాగే వర్కు ఎస్టిమేషన్ కూడా సర్పంచులకు ఇవ్వాలని, గ్రామ పంచాయతీల తీర్మానాలమేరకే నామినేషన్లు, టెండర్లు ఖరారు అయ్యేలా తగిన సూచనలతో ఎంపిడిఒలకు ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. దీనిని అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఇది స్థానిక సంస్థల హక్కులను కాలరాస్తుందన్నారు. మహాత్ముడు గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం అపహాస్యం పాలవుతోందని విమర్శించారు.

అధికార పార్టీ నేతల పెత్తనం

- గడపగడప పనులకు పంచాయతీ తీర్మానాలు లేకుండానే
ఏకపక్షంగా పనులను చేపడుతున్న అధికారులు - అధికారుల తీరుపై సర్పంచులు ఆగ్రహం

ప్రజాశక్తి-కర్నూల్ కలెక్టరేట్

ఇది మన ప్రభుత్వం ఇస్తున్న నిధులు కాబట్టి మనం చెప్పిన పనులను మాత్రమే అధికారులు చేయాలి అంటూ గడపగడప నిధుల వినియోగంపై అధికార పార్టీ ఎమ్మెల్యేల మనోగతం. గ్రామ పంచాయతీ తీర్మానాలు లేకుండానే పనులను చేపడుతున్నారు. ఈ పనులకు ఖర్చు చేసే నిధులపై అధికార పార్టీ నేతల పెత్తనం కొనసాగుతుంది. కర్నూలు జిల్లాలో దాదాపుగా 490 గ్రామపంచాయతీలు ఉన్నాయి. గడపగడపకు మన ప్రభుత్వం కింద జిల్లాకు దాదాపుగా రూ.145 కోట్ల నిధులను విడుదల చేసింది. ఈ నిధుల వినియోగం సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన నిబంధనల ప్రకారం గ్రామపంచాయతీ తీర్మానం చేసిన పనులను తప్పనిసరిగా పరిగణలోకి తీసుకోవాలని ప్రణాళిక శాఖ జిఒ నెంబర్ 123ను జారీ చేసింది.. ఈ జిఒ ప్రకారం తప్పనిసరిగా గడపగడపకు మన ప్రభుత్వం కింద మంజూరు చేసే పనులకు గ్రామపంచాయతీలో నుండి తీర్మానాలు తీసుకొని వాటిని సంబంధిత శాఖల ద్వారా పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం ఏడు నియోజకవర్గాల్లో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు కావడంతో ఎక్కడ కూడా ఈ ఉత్తరులను అమలు చేయడం లేదు. దీని ప్రకారం పనులను చేపట్టాల్సిన ఉండగా ఎమ్మెల్యేలు ఏకపక్షంగా వ్యవహరిస్తూ నిధులను ఖర్చు పెట్టేందుకు సన్నదమయ్యారు. గ్రామ పంచాయతీలు నుండి వచ్చే తీర్మానాలను తీసుకోకుండా ఏకంగా ప్రతిపాదనలను తయారుచేసి జిల్లా కలెక్టర్ ద్వారా పనులను ఆమోదించుకుంటున్నారు. ఈ పనులను చేపట్టిన శాఖల అధికారులు కూడా జిల్లా కలెక్టర్ ఆదేశాలు ప్రకారం గ్రామ పంచాయతీల తీర్మానాలను పరిగణలోకి తీసుకోకుండా పనులను చేపట్టిస్తున్నారు.

సర్పంచులు ఉత్సవ విగ్రహాల

ప్రజాస్వామ్య బద్దంగా గ్రామ పంచాయతీలకు సర్పంచులుగా ఎన్నికైన విగ్రహాలుగా మార్చారని గ్రామపంచాయతీ సర్పంచులు జిల్లా కలెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం గ్రామపంచాయతీ సర్పంచులు కలెక్టరేట్ గాంధీ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. గడపగడపకు మన ప్రభుత్వం కింద చేపట్టే పనులకు పంచాయతీ తీర్మానాలను తీసుకోకుండా పనులను చేపడుతున్నారని సర్పంచులు మండిపడ్డారు. గ్రామ స్వరాజ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కళ్లెం వేస్తుందని వారు విమర్శించారు. సర్పంచులు జయన్న, రామాంజనేయులు బాలపీరా బొగ్గుల శీలమ్మ, విజయలక్ష్మి పార్వతీ పాల్గొన్నారు.

స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసేలా చర్యలు

- బాలపీర, సర్పంచి, ఈ.తాండ్రపాడు

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసేలా చర్యలు చేపడుతుంది. గడపగడపకు మన ప్రభుత్వం కింద చేపట్టే పనులను గ్రామపంచాయతీ తీర్మానాలు చేయకుండానే పనులను చేపట్టడం సరైనది కాదు. గ్రామంలో ఉన్న సమస్యలు పంచాయతీ సర్పంచులకు తెలుస్తాయని ఎమ్మెల్యేలకు అధికారులకు తెలుస్తాయని ప్రశ్నించారు.

పంచాయతీ తీర్మానాల్లేకుండా పనులు చేయరాదు

- జయన్న సర్పంచు బి తాండ్రపాడు

గ్రామపంచాయతీ పరిధిలో ఏ పని చేపట్టినా తప్పనిసరిగా పంచాయతీ తీర్మానం అనుగుణంగానే చేపట్టాలి. గ్రామపంచాయతీ తీర్మానాలు లేకుండా ఏ పనులను కూడా అధికారులు చేపట్టరాదు. గడపగడపకు మన ప్రభుత్వం కింద చేపట్టే పనులను పంచాయతీ నుండి తీర్మానాలు చేసిన తర్వాతనే పనులకు ఆమోదముద్ర వేయాలి.



పోస్టర్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్ పి.కోటేశ్వరరావు, జెసి రామసుందర్‌రెడ్డి

ఇన్వెస్టర్ సమ్మిట్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో సోమవారం మార్చి 3,4 తేదీలలో వైజాగ్‌లో నిర్వహించబోతున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్-2023 పోస్టర్‌ను జాయింట్ కలెక్టర్ ఎస్.రామసుందర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. నూతన పరిశ్రమల స్థాపనకు కొత్త ఎంటర్ప్రెన్యూర్లను ఆకర్షించుట కోసం గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ను నిర్వహించను న్నారన్నారు..రాష్ట్ర అభివృద్ధికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ సదస్సులో జిల్లాలోని ఔత్సాహికులైన పారిశ్రామిక వేత్తలు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎపిఐఐసి జోనల్ మేనేజర్ విశ్వేశ్వరరావు, డిఆర్‌ఒ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పప్పుశనగ పంటకు సస్యరక్షణ చర్యలు

ప్రజాశక్తి-మద్దికెర

ప్రస్తుతం సాగులో ఉన్న పప్పు శనగ పంటను రబ్బరు పురుగు ఆశించడం జరుగుతుందని సోమవారం వ్యవసాయ అధికారి హేమలత తెలిపారు. రబ్బరు పురుగు పంట ఆకులను రాత్రి వేళల్లో తినేస్తుందని ఈ పురుగు నివారణకు రైనాక్షిపెయిర్ 0.3 మిల్లి లీటర్లు లేదా ఏమమేక్టిన్ బెంజోఎట్ 0.3 మిల్లి గ్రాములు ఒక లీటర్ నీటిలో కలుపు కొని సాయంత్రం వేళల్లో పిచికారీ చేసుకోవాలన్నారు. వేరు కుళ్ళు వలన మొక్కలు పైనుండి ఎండుకుంటూ వచ్చి చనిపోవడం జరుగుతుందన్నారు. ఈ తెగులు నివారణకు థయో ఫినెట్ మెతేల్ 1 గ్రాము ఒక లీటర్ నీటిలో కలుపుకొని మొక్కల మొదల్లు బాగా తడిచేటట్లు పిచికారీ చేసుకోవాలని వ్యవసాయ అధికారి రైతులకు తెలిపారు.

స్మశానాన్ని కబ్జాకోరు నుండి కాపాడాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : బోదెపాడు స్మశానాన్ని అక్రమంగా కబ్జా కోరు డీలర్ అయ్యన్నను వెంటనే అరెస్ట్ చేసి, పట్టా చేయించిన అధికారులను సస్పెండ్ చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఆనంద్ బాబు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట గోనెగండ్ల మండలం, తిప్పనూరు గ్రామపంచాయతీ కొత్త బోదెపాడు గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఆనంద్ బాబు, జిల్లా నాయకులు యేసురాజు, గ్రామ పెద్దలు సుధాకర్, రాజారత్నం, రామచంద్రారెడ్డి, లక్ష్మీదేవి లు మాట్లాడారు. గ్రామంలోని సర్వే నెంబర్ 90/1 లో ఉన్న భూమి రెవిన్యూ పరంగా దేవనకొండ మండలానికి సంబందిందని, గ్రామ పంచాయితీ పరంగా గోనెగండ్ల మండలానికి సంబందించింది కావడంతో దేవనకొండ రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజల కండ్లుగప్పి అక్రమంగా డీలర్ అయ్యన్నకు పట్టా చేయించి యిచ్చారన్నారు. స్మశాన స్థలానికి పట్టా ఇచ్చిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీలర్ అయ్యన్నపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలన్నారు. ఈ స్థలం గ్రామస్తులకు స్మశానం ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ధర్నాలో గ్రామ ప్రజలు హనుమంతు, ఉరుకుంద, మద్దిలేటి రెడ్డి, వాసు, చంద్రన్న, నాగ సుంకన్న, మధు, మురళి, రవి ప్రసాద్, శేషు, ఈశ్వర్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, గోవిందు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కెవిపిఎస్

రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువు : కెఇ.శ్యాంబాబు

ప్రజాశక్తి-పత్తికొండ

వైసిపి రాక్షస పాలనలో రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కేఈ శ్యాంబాబు అన్నారు. ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా సోమవారం పత్తికొండ పట్టణం లోని పోస్టాఫీస్ ప్రాంతంలో ఆయన పర్యటించి వైసిపి అసమర్థపాలనపై ప్రజలతో మాట్లాడారు. టిడిపి హయాంలో దుల్హన్ పథకం రంజాన్ తోఫాతోబీ పాటు మైనార్టీ సంక్షేమం కింద రుణాలు అందేవని అలాంటి పథకాలు కనుచూపుమేరలో లేకుండా మాయం చేశారన్నారు. వైసిపి పాలనపై మహిళలు కెఇ శ్యాం బాబుకు ఫిర్యాదు చేశారు. ఇంతటి అవినీతి పాలన తమకు వద్దని టిడిపి పాలనే కావాలని మహిళలు చెప్పుకొచ్చారు. వైసిపి పాలన అంతమొందించేందుకు వచ్చే ఎన్నికల్లో ఓటును ఆయుధంగా వాడి టిడిపిని గెలిపించాల్సిన బాధ్యత మీదేనని తిరిగి ఆ పథకాలన్నీ అందించే బాధ్యత చంద్రబాబుదని కెఇ.శ్యాంబాబు వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అశోక్ కుమార్ పాల్గొన్నారు.

మాండూస్ తుఫాను బాధిత రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఈనెల నెలలో వచ్చిన మాండూస్ తుఫాన్ వల్ల జిల్లాలో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం రైతు సంఘం జిల్లా ప్రతినిధిబృందం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ ,జిల్లా నాయకులు జి ఆంజనేయులు , జిల్లా సహాయ కార్యదర్శి ఎ.కృష్ణ , కర్నూలు మండల కార్యదర్శి మత్యుంజయ, ఓర్వకల్ మండల కార్యదర్శి ముర్తుజావలి జిల్లా జాయింట్ కలెక్టర్ రామ సుందర రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జి.రామకృష్ణ మాట్లాడుతూ ఖరీఫ్‌లో వేసిన పంటలు పత్తి ,మిరప, మొక్కజొన్న, ఉల్లి, టమేటా పంటలు దిగుబడి రాక సరైన ధరలు లేక రైతులు నష్టపోయారన్నారు. జిల్లాలో అత్యధిక పంట సాగు చేసిన పత్తి పంట నకిలీ విత్తనాల వల్ల పంట దిగుబడి రాక నష్టపోయిన విషయం తెలిసిందేనని అన్నారు. టమేటా పంటకు గిట్టుబాటు ధర లేక పెట్టుబడి ఖర్చులు రాక అప్పులలో కూరుకుపోయిన పరిస్థితులలో రైతులు ఉన్నట్లు తెలిపారు. రబీలోనైనా వస్తే కొంతైనా బాగుంటుందని ఆశించిన రైతులకు అకాల తుఫాన్ వల్ల పప్పు రైతులకు తీవ్రమైన నష్టం మిగిల్చిందన్నారు. శనగకు పులుసుపోయి పొగాకు జిగుటుపోయి దెబ్బ తిన్నాయని, కంది పంట కూడా దిగుబడి తగ్గిపోయి కందులు నల్లగా అయ్యే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు ఎటువంటి నష్టం లేదని ప్రకటనలు ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపడం రైతులను వంచన చేయడమే అవుతుందన్నారు. ఈ రకమైన ప్రకటన చేయడం చాలా అన్యాయమని ఇదివ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మికి తగదని అన్నారు. రైతులకు వ్యతిరేకంగా ప్రకటన ఇవ్వడం, పైపెచ్చుమంచి పంటలు వస్తాయని శాస్త్రవేత్తలు కూడా చెప్పారని చెప్పడం మరీ విడ్డూరంగా ఉందన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని జాయింట్ కలెక్టర్‌ను కోరారు.



జెసికి వినతిపత్రం అందజేస్తున్న జి.రామకృష్ణ, ఆంజనేయులు



షటిల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

షటిల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూలు స్పోర్ట్స్

ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకుని సోమవారం డిఎస్‌ఎ ఇండోర్ స్టేడియంలో షటిల్ టోర్నమెంట్‌ను నగర మేయర్ బివై.రామయ్య, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. జిల్లా రాష్ట్ర వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.గోపాల్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్లు లక్ష్మిరెడ్డి, సుదర్శన్ రెడ్డి, నారయణ రెడ్డి, లక్షికాంత రెడ్డి, వైస్ సి పి నాయకులు శివరాం, బాలచంద్ర రెడ్డి, శ్రీధర్ రెడ్డి, చిన్న, శ్రీను, జిలాన్, రాజేష్, నాగరాజు, శ్రీనివాస రెడ్డి, వెంకటరమణ, రామకృష్ణ గౌడ్, పాల్గొన్నారు.

జిల్లా కోర్టు పిపిగా ఎం.వెంకటరెడ్డి

ప్రజాశక్తి - లీగల్ -కర్నూలు



కర్నూలు జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఎం. వెంకటరెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జూపాడు బంగ్లా మండలం తరిగోపుల గ్రామానికి చెందిన ఎం. వెంకటరెడ్డి 1998 నుండి కర్నూలులో వివిధ కోర్టుల్లో న్యాయవాద వృత్తిలో ఉన్నారు. గతంలో ఇదే కోర్టుకు పబ్లిక్ ప్రాసి క్యూటర్‌గా పనిచేశారు. ఇప్పటివరకు ఎస్సీ ఎస్టీ కోర్టు పిపి. బి.స్వాములు ఇన్చా ర్జిగా ఉన్నారు. జిల్లా కోర్టు పిపిగా నియమితులైన ఎం.వెంకట్ రెడ్డి సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్.శ్రీనివాసరావును కలిసి బాధ్యతలు స్వీక రిం చారు. ఎం.వెంకట్ రెడ్డి నియామకంపట్ల న్యాయ వాదులు హర్షం వ్యక్తం చేశారు.

20న డయల్ యువర్ ఎస్ఇ

కర్నూలు కార్పొరేషన్ : జిల్లా విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి డయల్ యువర్ ఎస్ఇ (సూపరింటెండెంట్ ఇంజనీర్) కార్యక్రమాన్ని ఈనెల 20న మంగళవారం ఉదయం 10:00 గంటల నుండి 11:00 గంటల వరకు నిర్వహిస్తున్నామని కర్నూలు ఎస్‌పిడిసిఎల్ పర్యవేక్షక ఇంజనీరు ఎం. ఉమాపతి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు తమ సమస్యల గురించి 7382614308 సెల్ నెంబర్‌కు ఫోన్ చేసి సమస్యల పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సంక్షేమ హాస్టళ్లను తనిఖీ చేయాలి

- సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ధర్నా



సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు బైఠాయించిన నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

సంక్షేమ హాస్టళ్లను తనిఖీ చేయాలని, ప్రభుత్వ గురుకుల, కస్తూరిబా గాంధీ విద్యాలయ హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడారు. ప్రభుత్వ గురుకుల, కస్తూరిబా గాంధీ విద్యాలయ హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో ప్రభుత్వ అధికారులు విఫలం చెందారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు పురుగుల అన్నం, నీళ్ల చారు పెడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. సబ్ కలెక్టర్ స్పందించి గురుకుల, కస్తూరిబా గాంధీ, సంక్షేమ హాస్టళ్లలో తనిఖీలు చేపట్టి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఎస్ఎఫ్ఐ నాయకులు భరత్, వెంకటేష్, నాగరాజు, గౌస్, గణేష్, రాజు, రామానాయుడు, సూరి, తిమ్మప్ప, వంశీ ఉన్నారు.

దుర్భర జీవితాలు గడుపుతున్న రజకులు

- ఏపి రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముక్కన్న, గురుశేఖర్

ప్రజాశక్తి - ఆదోని



కరపత్రాలను విడుదల చేస్తున్న సంఘం నాయకులు

బీసీ తరగతికి చెందిన రజకులు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా నేటికీ కడు దుర్భర జీవితాలు గడుపుతున్నారని ఏపి రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు సి.ముక్కన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి సి.గురుశేఖర్ తెలిపారు. 'రజకుల సమస్యలు-ప్రభుత్వ విధానాలు' అనే అంశంపై జనవరి 6న జరిగే సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆదోనిలోని తాయమ్మ గుడి వద్ద ఉన్న దోబీ ఘాట్ వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. శ్రమకు తగిన కూలి పెంచమని గ్రామ సాంఘిక బహిష్కరణలు, దాడులు, దౌర్జన్యాలకు గురవుతున్నారని తెలిపారు. గతంలో ఇచ్చిన ఇనాం భూములకు విలువ పెరగడం వల్ల కబ్జాకు గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జిఒ 363 ప్రకారం దోబీఘాట్ స్థలాలను, చెరువులను, కుంటలను రజక వృత్తిదారులకే కేటాయించాలని డిమాండ్ చేశారు. రజక అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలని కోరారు. కర్నూలులో జరిగే సదస్సులో సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందిస్తామన్నారు. జిల్లా కమిటీ సభ్యులు చిరిలి ఈరన్న, ఉరుకుందు, విదానంద, పట్టణ సంఘం నాయకులు సూరి, రజత్, హుస్సేని, రఘు, మండల నాయకులు భీమలింగ, జయరాం పాల్గొన్నారు.

టిడిపిలో భగ్గుమన్న విభేదాలు

- మంత్రాలయం టిడిపి టికెట్ బీసీలకే కేటాయించాలి

- కాల్వ శ్రీనివాసులను కలిసిన బీసీ నాయకులు

ప్రజాశక్తి - మంత్రాలయం

బీసీలు అధికంగా ఉన్న మంత్రాలయం నియోజకవర్గం టిడిపి టికెట్ బీసీలకే కేటాయించాలని నియోజకవర్గ బీసీ నాయకులు మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులను కోరారు. సోమవారం రాఘవేంద్రస్వామి దర్శనార్థమై మంత్రాలయం వచ్చిన ఆయనను టిడిపి నాయకులు గోతులదొడ్డి ఉలిగయ్య కోసిగి మాజీ సర్పంచ్ ముత్తురెడ్డి, తెలుగు యువత జిల్లా నాయకులు సురేష్ నాయుడు ఆధ్వర్యంలో కలుసుకుని శాలువా, పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. నియోజకవర్గ విభజన తర్వాత రెండు సార్లు రెడ్డి సామాజిక వర్గానికే కేటాయించారని తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో మంత్రాలయం నియోజకవర్గం నుంచి బీసీలకే టికెట్ ఇవ్వాలని పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. టిడిపి నుంచి కచ్చితంగా గెలిచి తీరుతామని యువ నాయకులు సురేష్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు.

రాఘవేంద్రుని దర్శించుకున్న కాల్వ

శ్రీరాఘవేంద్రస్వామిని మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న ఆయనకు టిడిపి మండలాధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి, సహాయక పిఆర్ఒ హొన్నొళ్లి వ్యాసరాజాచార్ స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. అనంతరం శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుబుధేంద్రతీర్థులు ఆయనకు మెమెంటో



కాల్వ శ్రీనివాసులును కలిసిన నాయకులు

వేదవతి నిర్మాణంలో ప్రభుత్వ నిర్లక్ష్యం

- కోట్ల ఆధ్వర్యంలో పాదయాత్ర

- జన సందోహం మధ్య కదిలిన పాదయాత్ర

ప్రజాశక్తి-ఆలూరు/హాలహర్వి

కర్ణాటక, ఏపి సరిహద్దుల్లో ఉన్న వేదవతి నదిపై ప్రాజెక్టును నిర్మించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి, టిడిపి ఆలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోట్ల సుజాతమ్మ విమర్శించారు. సోమవారం వేదవతి రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాలని హాలహర్వి నుంచి గూళ్యం వరకు మహా పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆలూరు నియోజకవర్గంతోపాటు ఆదోని, పత్తికొండ ప్రాంతాలకు 80 వేల ఎకరాల సాగు, తాగునీరు అందించేందుకు నాటి ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు రూ.1,950 కోట్లు నిధులు మంజూరు చేశారని తెలిపారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక వేదవతికి అరకొర నిధులు కేటాయించి మరిచారన్నారు. వేదవతి ప్రాజెక్టు పనులు తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పాదయాత్రకు మద్దతుగా సీమకు చెందిన నేతలు టిడిపి మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. హాలహర్వి నుంచి ప్రారంభించిన పాదయాత్ర బాపురం, జె.హొసళ్లి గ్రామాల మీదుగా గూళ్యం గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా రైతులు, టిడిపి నాయకులు భారీ ఎత్తున స్వాగతం పలికారు. గూళ్యం గ్రామంలో పూల వర్షం కురిపించారు. అనంతరం టిడిపి నాయకులు వేదవతి ప్రారంభ లిఫ్ట్ ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడ ఇసుక దిబ్బలు తప్ప ఏమీ లేవని అన్నారు. దాదాపు 15 కిలోమీటర్ల పాదయాత్రలో రైతులు, కూలీలు కోట్ల సుజాతమ్మను కలిసి తమ బాధలను చెప్పుకున్నారు. రాష్ట్రంలో టిడిపి హయాంలో హంద్రీనీవా, గాలేరు, తెలుగుగంగ, పట్టిసీమ ఇలా సాగునీటి ప్రాజెక్టులు కట్టిన చరిత్ర టిడిపికి ఉందని తెలిపారు. టిడిపి మాజీ మంత్రులు కాల్వ శ్రీనివాసులు, కెఇ.ప్రభాకర్, అఖిలప్రియ, టిడిపి జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి, మంత్రాలయం ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి పాల్గొన్నారు.



పాదయాత్ర సందర్భంగా మాట్లాడుతున్న కోట్ల

జిఒ 53ను రద్దు చేయాలి

- దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

దళిత కులాలకు ద్రోహం చేస్తున్న జగన్ ప్రభుత్వం తెచ్చిన జిఒ 53ను రద్దు చేయాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి సోమప్ప సర్కిల్‌లో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న కురువలు బీసీలుగా బీసీ 'బి' కుల ధ్రువీకరణ పత్రాలు తీసుకుంటున్నారని తెలిపారు. జగన్ ప్రభుత్వం దళిత కులాలను దెబ్బ కొట్టాలని దొడ్డదారిలో జిఒ 53ను తీసుకొచ్చిందని చెప్పారు. మాదాసి, మాదారి కురువల పేరు మీద ఎస్సీ సర్టిఫికెట్లు తీసుకోవడానికి జిఒ 53 దోహదపడుతుందని తెలిపారు. జిఒ 53ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు ఎసి.దేవదానం, పూలే, అంబేద్కర్ ఐడియాలజీ కన్వీనర్, బహుజన నాయకులు ఎస్.నరసన్న, బి.జయరాజు, పి.ఆదాము, డి.సంజీవ్, మాల మహానాడు నాయకులు ఎం.గడ్డం హుసేని, ఎం.రంగయ్య, ఎం.మల్లేష్, ఎం.రాజోలప్ప, ఎం.నరసప్ప, ఎం.గోవిందు, జై భీమ్ ఎంఆర్‌పిఎస్ నాయకులు ముత్తు హనుమన్న, ఆదాం, అబ్రహాం, కెవిపిఎస్ నాయకులు ఎస్.ఆంథోని, ఎస్.రాజు, ఆనంద్ రావు, గుంటప్ప, తిమ్మన్న, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పందికోన ఈరన్న, బాలరాజు, విద్యార్థి నాయకులు ఉదయ్, కె.శాంతి రాజు, సురేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఎర్రకోటను కలిసిన జడ్‌పి చైర్మన్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డిని జడ్‌పి చైర్మన్, ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిశీలకులు ఎర్రబోతుల పాపిరెడ్డి సోమవారం ఎర్రకోట స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. మండల కన్వీనర్ బిఆర్.బసిరెడ్డి, భీమిరెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ డి.నజీర్ అహ్మద్, లక్ష్మీ కాంత్ రెడ్డి ఉన్నారు.

గుండెపోటుతో రైతు కూలీ మృతి

ప్రజాశక్తి - పెద్దకడబూరు

మండలంలోని చిన్నతుంబలం గ్రామంలో కురువ మహాదేవ (38) సోమవారం గుండెపోటుకు గురై మృతి చెందారు. మృతునికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. మహాదేవ సోమవారం కూలి పనుల నిమిత్తం వరి కోత కోయడానికి వెళ్లారు. అక్కడే కొంత సేపు గుండె నొప్పిగా ఉందని తోటి కూలీలకు చెప్పడంతో అక్కడ ఉన్న కూలీలు అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్స్ సిబ్బంది వచ్చి చెక్ చేయగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న టిడిపి ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు వీరేష్ గౌడ్, కాలువగడ్డ నరసింహులు, ఉప సర్పంచి మహేష్, హనుమంతు, బద్రి, మాల శివ, చంద్ర, బ్రహ్మయ్య, కురువ నాగప్పలు మహాదేవ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని తెలిపారు. మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు.

'ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి'

హొళగుంద : హొళగుంద ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. సోమవారం స్పందనలో ఎంపిడిఒ దాసు నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు వీరేష్, ఎర్రిస్వామి మాట్లాడారు. ఇప్పుడు జరుగుతున్న ఉపాధ్యాయుల బదిలీల్లో హొళగుంద పాఠశాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పూర్తి స్థాయిలో భర్తీ చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

పకడ్బందీగా భూముల రీ సర్వే

ప్రజాశక్తి - చిప్పగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూముల రీ సర్వే సోమవారం నేమకల్లు గ్రామంలో పకడ్బందీగా చేపట్టామని విఆర్ఒ ఈరన్న తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. భూముల రీ సర్వేకు రైతులందరూ సహకరించాలని కోరారు. గ్రామం నుంచి మొలగేల్లి రహదారికి చుట్టుపక్కల ఉన్న పొలాల్లో రీ సర్వే పనులు వేగవంతం చేశామన్నారు. రైతులకు ఏమైనా సమస్యలు వస్తే తమకు తెలియజేయాలని కోరారు. సచివాలయ సర్వేయర్ వినోద్ కుమార్, గ్రామ తలారులు ఎల్లప్ప, రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి గుడికల్ విద్యార్థులు

ఎమ్మిగనూరు : గుడికల్ హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కర్నూలు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన క్రీడా ఎంపిక పోటీల్లో గుడేకల్ హైస్కూల్ విద్యార్థులు అండర్-14 వాలీబాల్‌లో భూమిక, అండర్-17లో లావణ్యశ్రీ, విజయ్, అండర్-14 హాకీలో శివనాగచైతన్య, అండర్-14 ఫుట్‌బాల్‌లో తాయన్న ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయినట్లు ఫిజికల్ డైరెక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. ఎంపికయిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసప్ప, ఉపాధ్యాయులు అభినందిచారు. కరెకృష్ణ, సాయిబాబు, బసన్న, రాముడు, ఆరన్ జ్యోతి, మారుతి పాల్గొన్నారు.

లక్ష్మి నారాయణ స్వామి క్యాలెండర్ ఆవిష్కరణ

చిప్పగిరి : చిప్పగిరి కసాపురం, మద్దికెర మార్గమధ్యంలో నూతనంగా వెలిసిన శ్రీలక్ష్మీ నారాయణ స్వామి నూతన క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. తలారి పరశు రాముడు, టిపిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్‌డిఒ రవీంద్ర, తహశీల్దార్ రాము, రూరల్ ఎస్ఐ గోపాల్, శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ సభ్యులు హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలి

- మున్సిపల్ చైర్మన్ శాంత

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణ పరిసరాల పరిశుభ్రతకు సమిష్టిగా సహకరించాలని మున్సిపల్ చైర్మన్ శాంత, కమిషనర్ రఘునాథ్ రెడ్డి కోరారు. పట్టణంలో పరిసరాల పరిశుభ్రతపై సోమవారం అవగాహన ర్యాలీని వారు జెండా ఊపి ప్రారంభించారు. మున్సిపల్ మైదానం నుంచి మెయిన్ రోడ్డు గూండా కంట్రోల్ రూమ్ వరకు నినాదాలు చేస్తూ ప్రదర్శన సాగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి మాట్లాడారు. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా కేటాయించిన డస్ట్ బిన్‌లలో వేయాలని తెలిపారు. తడి, పొడి చెత్త, హానికరమైన వ్యర్థాలను వేరు చేసి పారిశుధ్య కార్మికులకు ఇవ్వాలని కోరారు. ఈనెల 12 నుంచి 20 వరకు ఇంటింటికీ వెళ్లి క్లాప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. చెత్త పన్ను సక్రమంగా చెల్లించి సహకరించాలని కోరారు. అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, టిపిఒ శ్రీనివాసులు, అసిస్టెంట్ ఇంజినీర్ కృపాకర్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌లు హరినాథ్, శ్రీనివాసులు, మెప్మా ఆఫీసర్ వీరారెడ్డి, జావీద్, మేస్త్రి మహబూబ్ బాషా పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ శాంత

రోడ్లు, డ్రైయినేజీ ఏర్పాటుకు చర్యలు

- రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

మురికివాడల్లో సిమెంట్ రోడ్లు, డ్రెయినేజీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ ఛైర్మన్ శాంత తెలిపారు. సోమవారం పట్టణంలోని 1వ వార్డు వాల్మీకి నగర్‌లో వార్డు కౌన్సిలర్ పార్వతి ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే తనయుడు జయ మనోజ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మహాత్మ గాంధీ నగర్, వాల్మీకి నగర్, విజయభాస్కర్ రెడ్డి నగర్, కల్లుబావి ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు, డ్రెయినేజీ ఏర్పాటుకు పనులు మొదలయ్యాయని తెలిపారు. నాణ్యత ప్రమాణాలు పాటించి సకాలంలో పనులు పూర్తి చేయాలని కోరారు.

ఎపిలో స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజం

- టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు



ఎపిలో స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజం కొనసాగుతుందనడానికి మాచర్లలో జరిగిన ఘటన నిదర్శనమని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వరరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టిడిపి ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ... మన రాష్ట్రానికి' కార్యక్రమం చేపట్టారని తెలిపారు. మాచర్ల ఇన్‌ఛార్జ్ బ్రహ్మారెడ్డి కరపత్రాలు పంచుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ మున్సిపల్ కార్యాలయ ప్రాంతానికి చేరుకున్నారని చెప్పారు. ఆ సమయంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కిషోర్ ఆధ్వర్యంలో వందలాది మంది పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి రౌడీమూకలు బ్రహ్మారెడ్డి, టిడిపి కార్యకర్తలపై దాడి చేశారని మండిపడ్డారు. దాడికి గురైన బ్రహ్మారెడ్డిని అరెస్టు చేశారు, గాని తురక కిశోర్‌ను అరెస్టు చేయలేదని చెప్పారు. కార్డెన్ సెర్చ్ చేసి టిడిపి వారి వద్ద ఆయుధాలు లేవని తెలుసుకున్న తర్వాతే దాడి చేసి హత్యాయత్నం చేశారని తెలిపారు. పోలీసుల సమక్షంలోనే టిడిపి కార్యాలయంతో పాటు బ్రహ్మారెడ్డి ఇంటిని పెట్రోల్ పోసి తగులబెట్టారని చెప్పారు. రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చాక టిడిపి నాయకులు, కార్యకర్తలపై వైసిపి మూకల మారణకాండ కొనసాగుతోందని మండిపడ్డారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ వైఫల్యానికి క్షీణించిన శాంతిభద్రతలు అద్దం పడుతున్నాయని తెలిపారు.

వలస వెళ్లిన యువతి అనారోగ్యంతో మృతి

ప్రజాశక్తి - కౌతాళం

పొట్టకూటి కోసం వలస వెళ్లిన ఓ కుటుంబంలో యువతి అనారోగ్యంతో మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. మల్లనహట్టి గ్రామీణ చెందిన మారెమ్మ, ముక్కన్న దంపతుల కుమార్తె శాంతి(18) అనారోగ్యంతో మృతి చెందారు. నెల రోజుల క్రితం గుంటూరుకు మిరప పంట పొలంలో పని చేయడానికి వలస వెళ్లారు. అక్కడ పనిచేస్తూ అనారోగ్యానికి గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చికిత్స కోసం అక్కడి ఆస్పత్రిలో చేర్పించగా కోలుకోలేక మృతి చెందినట్లు చెప్పారు. సోమవారం మల్లనహట్టి గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

వైసిపి పాలనలోనే రైతు రాజ్యం

- సహకార సొసైటీల బలోపేతానికి కృషి

- రాష్ట్ర ఉపాధి, కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం

ప్రజాశక్తి - దేవనకొండ

వైసిపి పాలనలోనే రైతు రాజ్యం అభివృద్ధి చెందిందని రాష్ట్ర ఉపాధి, కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం తెలిపారు. సోమవారం దేవనకొండ సహకార సొసైటీ ఆవరణలో నాబార్డు, ఆప్కాబ్ ఆర్థిక సహకారంతో రూ.84 లక్షలతో నిర్మించిన ఫంక్షన్ హాల్, దుకాణాల సముదాయాన్ని ప్రారంభించారు. మంత్రి గుమ్మనూరు, ఆప్కాబ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి, మండల సహకార సంఘం అధ్యక్షులు లక్ష్మీ దేవమ్మ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ముందుగా సొసైటీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి గుమ్మనూరు మాట్లాడారు. సహకార సొసైటీల పరిధిలో గత 36 సంవత్సరాలుగా జరగని అభివృద్ధి మూడేళ్ల వైసిపి పాలనలో జరిగిందని తెలిపారు. రైతు బాగుంటేనే గ్రామాలు అభివృద్ధి చెంది రాష్ట్రం, దేశం బాగుంటుందని చెప్పారు. రాష్ట్రంలోనే కర్నూలు కెడిసిసి బ్యాంకు అభివృద్ధిలో 5వ స్థానంలో నిలవడం గర్వించదగ్గ విషయమన్నారు. సహకార సొసైటీల బలోపేతానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి విశేష కృషి చేసినట్లు తెలిపారు. గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థతో గ్రామ స్వరాజ్యం వచ్చిందన్నారు. రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు రాయితీతో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించిన ఘనత జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని తెలిపారు. ఆలూరు నియోజవర్గంలోని అన్ని మండలాల్లో అభివృద్ధి కార్యక్రమాలను సహకార సొసైటీలో చేపట్టాలని చెప్పారు. ప్రతి మండలంలోనూ కెడిసిసి బ్యాంకు ఏర్పాటు చేయాలని బ్యాంకు అధికారులను కోరారు. డిజిఎం విజయ్ కుమార్, నాబార్డు డిడిజి పార్థవ, సెంట్రల్ బ్యాంకు మేనేజర్ సునీల, కెడిసిసి సిఇఒ రామాంజనేయులు, డిప్యూటీ డిఎం భరద్వాజ్, ఆదోని డిఎల్‌సిఒ ఉమా దేవి, పత్తికొండ ఎజిఎం రామ్మోహన్, స్థానిక సిఇఒ, గుమ్మనూరు సోదరులు శ్రీనివాసులు, నారాయణ స్వామి, ఎంపిపి లక్ష్మీదేవి, జడ్‌పిటిసి కిట్టు, కెడిసిసి జిల్లా పాలకవర్గ సభ్యులు వెంకటేశ్వరమ్మ, సీమ సుధాకర్ రెడ్డి, డైరెక్టర్ రాఘవేంద్ర, వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, ఎంపిపి భర్త లుమాంబ, వైసిపి మండల నాయకులు ప్రభాకర్ రెడ్డి, నిజాలు రెడ్డి, ప్రేమ్ నాథ్ రెడ్డి, మోహన్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, దివాకర్ నాయుడు, మద్దిలేటి నాయుడు, రామచంద్ర, సర్పంచి అరుణ్ కుమార్, ఎల్‌కె.శీను, చంద్రన్న,




ఫంక్షన్ హాలును ప్రారంభిస్తున్న గుమ్మనూరు జయరాం

డివిఎంసి సభ్యునికి సన్మానం

ప్రజాశక్తి - దేవనకొండ

జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలో సభ్యులు శాంతి కుమార్‌ను సన్మానించారు. సోమవారం రాష్ట్ర ఉపాధి, కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్‌ను వైసిపి యువ నాయకులు శాంతికుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి రామకృష్ణ, వైసిపి మండల కన్వీనర్ మల్లికార్జున, స్థానిక నాయకులు శాంతి కుమార్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా శాంతి కుమార్ మాట్లాడారు. నామినేటెడ్ పోస్టుల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి బీసీ, ఎస్సీ ఎస్టీ, మైనార్టీ వర్గాలకు సముచిత న్యాయస్థానం కలిపిస్తున్నారని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు.




శాంతి కుమార్‌ను సన్మానిస్తున్న మంత్రి గుమ్మనూరు

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - చిప్పగిరి

హాలహర్వి మండలం మల్లికార్జున పల్లి గ్రామానికి చెందిన వాటర్‌మేన్ సంజప్ప సోమవారం విధులకు వెళ్తుండగా బైక్ ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న చిప్పగిరి జడ్‌పిటిసి విరుపాక్షి హుటాహుటిన మల్లికార్జున పల్లి చేరుకొని మృతదేహాన్ని సందర్శించి కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం మృతుని కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు.



సంజప్ప కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న జడ్‌పిటిసి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డాక్టర్ మధుసూదన్

ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా జోనల్ స్థాయి ఆటల పోటీలు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఈనెల 21న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సోమవారం స్థానిక అక్షరశ్రీ పాఠశాలలో జోనల్ స్థాయి ఆటపోటీలను ప్రారంభించారు. ఆదోని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ ఎ.మధుసూదన్, మున్సిపల్ ఛైర్మన్ బోయ శాంత ముఖ్య అతిథులుగా హాజరయి ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన్ మాట్లాడారు. చదువుకునే పిల్లలు జీవితంలో ఉన్నత ఆశయాలతో రాణించాలంటే విద్య ఎంత ముఖ్యమో ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని తెలిపారు. ప్రతి విద్యార్థీ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే ఏదో ఒక క్రీడలో రాణించాలని చెప్పారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల మెదడు ఉత్సాహంగా పనిచేసి చదువుల్లో కూడా విశేషంగా రాణిస్తారని తెలిపారు. అనంతరం స్కూల్ యాజమాన్యం మేఘనాథరెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జోనల్ స్థాయిలో అన్ని రకాల ఆటల పోటీలను తమ స్కూల్‌లో నిర్వహించేందుకు అవకాశం కల్పించడం ఆనందంగా ఉందని తెలిపారు. అన్ని విధాలుగా సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డికి, వైసిపి యువనేత జయమనోజ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరసింహులు, ఎంబిసి డైరెక్టర్ డి.సలీం, వెల్లాల మధుసూదన శర్మ, వైసిపి నాయకులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాషావలీ, మస్తాన్ వలీ, లక్ష్మీ కాంత్, ప్రిన్సిపల్ రాఘవేంద్ర, ప్రసాదరావు పాల్గొన్నారు.

కారు డ్రైవర్ నిర్లక్ష్యం...

- ద్విచక్ర వాహనాలను ఢీకొట్టిన కారు



క్షతగాత్రులను పరామర్శిస్తున్న మండగిరి శేషిరెడ్డి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

పట్టణ సమీపంలోని 41 అడుగుల ఆంజనేయ స్వామి దేవాలయ సమీపంలో కారు డ్రైవర్ నిర్లక్ష్యంతో రెండు స్కూటర్లు ఢీకొని ఇద్దరు గాయాలు పాలైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. మండగిరి కాలనీకి చెందిన భీమన్న ఎమ్మిగనూరు నుంచి ఆదోనికి బయల్దేరారు. నిసార్ అహ్మద్ పనుల నిమిత్తం ఆదోని నుంచి సొంత గ్రామమైన నాగలదిన్నెకు బయల్దేరారు. కారు (నెంబర్ కెఎ 11ఎ 8266) డ్రైవర్ నిర్లక్ష్యంతో భీమన్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొని కారు డ్రైవర్ తప్పించుకోగా నిసార్ అహ్మద్ ద్విచక్ర వాహనాన్ని భీమన్న ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో నిసార్ అహ్మద్‌కు తీవ్ర గాయాలు కాగా భీమన్నకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ ద్వారా ఏరియా ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మండిగిరి మాజీ సర్పంచి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి మండిగిరి శేషిరెడ్డి ఆస్పత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. సంఘటనపై ఆయన అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

స్టడీ టూర్‌కు కమిషనర్ భార్గవ్ తేజ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, అమరావతి వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలువురు మునిసిపల్ కార్పొరేషన్ల కమిషనర్ల స్టడీ టూర్‌లో భాగంగా ఈ నెల 21 నుంచి 23 వరకు బెంగళూరు, మైసూర్‌తో పాటు పలు ప్రాంతాల్లో కమిషనర్లు పర్యటించనున్నారు. ఈ స్టడీ టూర్‌లో కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ ఎ.భార్గవ్ తేజ కూడా పాల్గొననున్నారు. కమిషనర్ తిరిగి విధుల్లోకి వచ్చే వరకు నగర పాలక అదనపు కమిషనర్ పివి.రామలింగేశ్వర్ నగర పాలక ఇంచార్జి కమిషనర్‌గా వ్యవహారించనున్నారు.

నాడు నేడు పనులకు ఆటంకం తగదు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

నాడు నిర్మాణ పనులకు ఆటంకం తగదని టౌన్ మోడల్ కళాశాల ప్రిన్సిపల్ సి.సుంకన్న అధ్యాపకులు పేర్కొన్నారు. టాప్ మోడల్ కళాశాల పరిధిలో నాడు నేడు కింద చేపడుతున్న పనుల్లో భాగంగా విద్యార్థినిలకు తాగునీటి సౌకర్యార్థం కొళాయిలు ఏర్పాటు చేస్తుండగా టాప్‌మోడల్ హై స్కూల్ హెచ్‌ఎం ఇన యతుల్లా , ఉపాధ్యాయులు అడ్డు కుంటున్నారని పేర్కొన్నారు. కళాశాల పరిధిలో ఖాళీగా ఉన్న స్థలంలో కుళాయిలను ఏర్పాటు చేస్తే వాటిని పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ ఇతర ఉపాధ్యాయులు అనవసరంగా పోలీసులకు , జిల్లా కలెక్టర్ ఫిర్యాదులు చేస్తున్నారని అన్నారు. తమపై తప్పుడు ఫిర్యాదులు చేయడం మానుకోవాలని కోరారు. కళాశాలలో జరుగుతున్న నాడు నేడు పనులను సమగ్ర శిక్ష అభియాన్ ఇన్చార్జి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కరెన్న కూడా పరిశీలించారు.

వైద్యుల సలహాలు పాటించాలి

ప్రజాశక్తి -మద్దికెర

వైద్య, ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు వైద్యుల సలహాలు పాటించాలని మండల వైద్యాధికారి నాగేష్ కోరారు. సమస్యలు వచ్చిమండల పరిధిలో అగ్రహారం, హంప గ్రామాలలో సోమవారం సచివాలయ ఆరోగ్య కేంద్రాలను ఆయన తనిఖీ నిర్వహించిన అనంతరం వివిధ ఆరోగ్య కార్యక్రమాలతో పాటు కుష్టువ్యాధి సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. అనుమానాస్పద కేసులను పరీక్షించి, కుష్టు వ్యాధి లక్షణాల పై ప్రజలకు అవగాహన కలిగించారు. చర్మం పై స్పర్శ లేని రాగి మచ్చలు, పొడలు, లావుగా మారిన నొప్పితో కూడిన నరములు, కాలు లేదా చేతుల కండరాలలో బలహీనత, చేతులు, పాదాలు, నరములలో తిమ్మిర్లు గా అనిపించడం, నొప్పి గా అనిపించనీ పుండు చేతులలో పాదాలలో ఉండడం, కళ్ళు పూర్తిగా మూసుకోలేక పోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే స్వీయ పరీక్ష చేసికొని వైద్యాధికారులను సంప్రదించాలని తెలిపారు.ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

కలెక్టర్ పై చర్య తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి కర్నూలు కార్పొరేషన్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి అబ్దుల్లా

విద్యార్థులను, విద్యార్థిసంఘాల నాయకులను అవమానపరుస్తూ మాట్లాడిన కర్నూలు కలెక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలూరు మండల కేంద్రం అరికెర రోడ్డులో అద్దె భవనంలో కొనసాగుతున్న బిసి.మేనేజ్మెంట్ హాస్టల్‌ను ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనం ఎఎస్‌డబ్లుఒ కార్యాలయాన్ని గర్ల్స్ హాస్టల్‌కు కేటాయించమని కలెక్టర్‌కు వినతి పత్రం అందచేయడానికి వెళితే 'మీరేం చదువుతున్నారు మీ తల్లిదండ్రులు ఏం చేస్తున్నారు మీ కుటుంబ సభ్యులు ఏం చేస్తున్నారు. ప్రశ్నించడం విద్యార్థుల హాస్టల్ భవనాలు మీకెందుకు మీరెల్లి కూలీ పని చేసుకొని బతకండి'.అని కలెక్టర్ చాలా నిర్లక్ష్యంగా విద్యార్థులను అవమానపరుస్తూ మాట్లాడుతున్నారన్నారని పేర్కొన్నారు. కలెక్టర్ స్థాయిలో ఆ విధమైన పదాలు ఉపయోగించి మాట్లాడటం సమంజసం కాదని వెంటనే కలెక్టర్ తీరు మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగాసోమవారం స్థానిక సుందరయ్య భవన్లో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా జిల్లా అధ్యక్షులు రంగప్ప మాట్లాడుతూ, బాలికల హాస్టల్ లో ఇంటర్మీడియట్, డిగ్రీ,ఐటిఐ పాలిటెక్నిక్, కళాశాలల విద్యార్థినిలు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం హాస్టలు అద్దె భవనంలో కొనసాగుతుందని. విద్యార్థినిలకు అద్దె భవనంలో సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రతినెలరూ రూ.34,000 అద్దె కట్టడం వల్ల ప్రభుత్వానికి భారంగా మారుతుందని జిల్లా కలెక్టరుకు చెబితే, జిల్లా కలెక్టర్ సమస్య పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, ఎప్పుడు స్థలం కేటాయించాలని, ఎప్పుడు భవనాలు నిర్మించాలనే, విషయం మాకు తెలుసు, ఈ విషయాల గురించి మీరు మాకు చెప్పవలసిన అవసరం లేదని అన్నారన్నారు. ఇలాంటి విషయాలు తీసుకువచ్చే బదులు బయటికి వెళ్లి పని చేసుకుంటే రోజుకు రూ. 500 కూలి ఇస్తారు కదా అని, వ్యంగ్యంగా మాట్లాడారని, కలెక్టర్ హోదాలో ఉండి పేద కుటుంబాలకు చెందిన విద్యార్థినిలు చదువుకునే హాస్టల్ కు అది కూడా ప్రభుత్వ కార్యాలయం ఖాళీగా ఉంటే కేటాయించమని అడుగుతే ఇలాంటి మాటలు మాట్లాడడం సంస్కారవంతమైన మాటలేనా ప్రశ్నించారు. ఆ మాటలు మాట్లాడడానికి కలెక్టర్ సిగ్గుపడాలని, ఆయన జిల్లా ఉన్నతాధికారి హోదాలో ఉండి కలెక్టర్ కు అద్దే భవనంపై అంత మోజు ఉండడానికి కారణం ఏంటని ప్రశ్నించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడానికి సిద్ధంగా లేని కలెక్టర్ ఇలాంటి మాటలు మాట్లాడటం సరైంది కాదన్నారు.

విద్యార్థుల సమస్యల పట్ల కలెక్టర్ చిత్తశుద్ధి లేకనే ఇలాంటి తప్పుడు వ్యాక్యలు చేస్తున్నారని విమర్శిస్తున్నారు. కర్నూలు జిల్లా కలెక్టర్ పైన వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

స్పందనకు 100 ఫిర్యాదులు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి సోమవారం 100 ఫిర్యాదులు అందాయని జిల్లా ఎస్పి సిద్ధార్థ కౌశల్ అన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమానికి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...ఫోన్ చేసి కారులాటరీ తగిలిందని చెప్పి రూ.47 వేలు ఖాతాలోకి వేయించుకుని సైబర్ నేరగాళ్ళు మోసం చేశారని కర్నూలు , ముజఫర్ నగర్ కు చెందిన భాస్కర్ ఫిర్యాదు చేశారు. గత కొద్ది రోజులుగా ఒక వ్యక్తి తనను బ్లాక్ మెయిల్ చేస్తూ నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కర్నూలు అశోక్ నగర్ కు చెందిన (కోసిగి పాఠశాల హెడ్ మాస్టర్) ప్రసాద్ ఫిర్యాదు చేశారు. గ్రామ సచివాలయంలో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి ఒక వ్యక్తి డబ్బులు తీసుకుని మోసం చేశారని ఓర్వకల్లు మండలం, నన్నూరు గ్రామానికి చెందిన షాషావలి ఫిర్యాదు చేశారు.

నీటి పారుదల శాఖలో లస్కర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి ఒక వ్యక్తి డబ్బులు తీసుకుని మోసం చేశారని ఆదోనికి చెందిన జయపార్థ రెడ్డి ఫిర్యాదు చేశారు. రెవిన్యూ రికార్డు ప్రకారం ఉన్న మా స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించుకున్నారని గోనెగండ్ల మండలం, పెద్ద నెలటూరు గ్రామానికి చెందిన నరసింహశెట్టి ఫిర్యాదు చేశారు. పొలం అమ్మిన వాళ్ళు రిజిస్టర్ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వెల్దుర్తి మండంలం, పులగుమ్మి గ్రామానికి చెందిన వడ్డె నరసింహులు ఫిర్యాదు చేశారు. వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పి హామీ ఇచ్చారు. ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి అడ్మిన్ డి.ప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి వెంకటాద్రి, లీగల్ అడ్వైజర్ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

సిజిఎఫ్ఎస్ఐ ద్వారా యువతను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్



దేశంలో క్రెడిట్ గ్యారెంటీ ఫండ్‌ఫర్ స్టాండప్ ఇండియా పథకం ద్వారా యువతను ప్రోత్సహించి ఆదరించాలని కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్ అన్నారు. శీతాకాల పార్లమెంటు సమావేశాల సందర్భంగా ఆయన ప్రశ్నోత్తరాల సమయములో సోమవారం ఈ పథకానికి సంబంధించి పలు ప్రశ్నలను పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వానికి సంధించారు. ఈ పథకం క్రింద ప్రస్తుత స్థితి ఏమిటి? ఎస్సీ ఎస్టీలు , మహిళలతో సహా మొత్తం ఎంతమంది లబ్ధిపొందారని, గత మూడేళ్లలో స్టాండప్ ఇండియా కోసం క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ కార్పస్ కింద మంజూరు చేసిన నిధుల మొత్తం ఎంత? పథకం సమర్థవంతంగా అమలు చేయడం కోసం తీసుకున్న చర్యలు ఏమిటి? ఎస్సీ ఎస్టీలు , మహిళలకు మద్దతుగా ప్రభుత్వం తీసుకున్న ఇతర అదనపు చర్యలు ఏమిటి అని ఎంపీ ప్రశ్నించారు. అందుకు ఆర్థిక మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి భగవత్ కరద్ సమాధానం ఇస్తూ సి జి ఎఫ్ ఎస్ ఐ అను పథకం ఏప్రిల్ 2016లో ప్రారంభించారని బ్యాంకు రుణాలను సులభతరం చేయడం ద్వారా ఎస్సీ ఎస్టీ , స్త్రీలకు రూ. 10 లక్షలు నుండి రూ.1 కోటి వరకు తయారీ రంగము గ్రీన్‌ఫీల్డ్ ఎంటర్‌ప్రైజ్ ఏర్పాటుకు, సేవలు, వ్యాపార రంగం, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. రాష్ట్రాల వారీగా వివరాలు 30 నవంబర్ 2022 నాటికి, గత మూడు సంవత్సరాలలో కార్పస్ ఆఫ్ క్రెడిట్ రూ.200 కోట్లు విడుదల చేశామని అన్నారు. పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని అన్నారు. ఇవి, ఇంటెన్సివ్ పబ్లిసిటీ క్యాంపెయిన్‌లు, అప్లికేషన్ ఫారమ్ సరళీకరణ, క్రెడిట్ గ్యారెంటీ పథకం, మార్జిన్ మనీలో తగ్గింపు, వ్యవసాయం, హ్యాండ్‌హోల్డింగ్‌కు అనుబంధిత కార్యకలాపాలను చేర్చామన్నారు. స్టాండ్ అప్ మిత్రలో 8000 కంటే ఎక్కువ హ్యాండ్ హోల్డింగ్ ఏజెన్సీల మద్దతునిస్తున్నాయన్నారు. ఔత్సాహిక వ్యవస్థాపకులు, దరఖాస్తుదారులకు హ్యాండ్‌హోల్డింగ్ పద్ధతిలో పోర్టల్ ఫైలింగ్, ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీ, నైపుణ్యం, ఆర్థిక శిక్షణ మొదలైనవి ఉన్నాయని తెలిపారు.



షాప్ లీగ్ వెయిట్‌లిఫ్టుంగు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

శాప్ లీగ్ క్రీడా పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కర్నూలు స్పోర్ట్స్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా కర్నూలు ఇండోర్ , అవుట్ డోర్ స్టేడియలలో జరిగిన క్రీడా పోటీలను కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ ప్రారంభించారు. ఆటియ పాటియా, త్రో బాల్, ఆర్చరీ, షటిల్ బ్యాడ్మింటన్ , వాలీబాల్, కబడ్డీ, బాస్కెట్ బాల్ వెయిట్ లిఫ్టింగ్, అథ్లెటిక్స్ లోని క్రీడాంశాలలో పోటీలు నిర్వహించారు. ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ మాట్లాడుతూ సంక్షేమ ఫలాలతోనే కాకుండా విద్యార్థుల, యువతలో ఉన్న ప్రతిభ నైపుణ్యాలను గుర్తించి జాతీయ , అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచి విధంగా వీళ్లందరు తమ ఉన్నతమైన కలలను సాకారం చేసుకొని దేశ కీర్తి ప్రతిష్ట పెంపొందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ పోటీలును ప్రతి ఒక్కరి సహాయ సహకార ఉండాలన్నారు. ఇదివరికే కర్నూలు నుంచి స్విమ్మింగ్ లో , ఆదోని చెందిన క్రీడాకారులలు దేశ వాలి క్రికెట్ స్థాయిలో ప్రతిభ చూపుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పట్టుబడిన మద్యం నిందితులను చూపుతున్న పోలీసులు

మద్యం అక్రమ రవాణాకు పాల్పడుతూ ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు నగరంలో అక్రమంగా మద్యం రవాణా చేస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేశామని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ వి.శ్రీనివాసులు తెలిపారు. సోమవారం రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఆయన ఎస్ఐ గోపీనాథ్ ఖాన్‌లతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. సిఐ కథనం మేరకు సోమవారం ఉదయం కర్నూలు నగరంలోని హిందూ స్మశాన వాటిక వద్ద రెండు బైకుల్లో ముగ్గురు వ్యక్తులు తెలంగాణ మద్యాన్ని అక్రమంగా రవాణా చేస్తుండగా ఎస్ఐ గోపీనాథ్ వారిని ఆపి తనిఖీ చేయగా అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లతో పట్టుబడ్డారు. నిందితుల్లో కర్నూలు టౌన్ దండిగేరి వాసి రాఘవేంద్ర, రంగరాజ వీధికి చెందిన జయశివుడు కవాడి స్ట్రీట్ కు చెందిన వెంకటసుబ్బయ్య ఉన్నారు. వారి వద్ద నుంచి రెండు బైకులు, మన్షన్‌హౌజ్ 20 మద్యం బాటిల్లు, మెక్ డోల్ 15 బాటిళ్లు, ఓల్డ్ అడ్మిరల్ 5 బాటిళ్లు మొత్తం 40 బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు.

వాల్మీకి బోయ సేవా సంస్థ అధ్యక్ష కార్యదర్శులుగా కృష్ణ నాయుడు, బొగ్గుల ఈరన్న

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్



వాల్మీకి బోయ సేవా సంస్థ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా కృష్ణ నాయుడు బొగ్గుల ఈరన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం నగరంలోని కృష్ణ కాంత్ ప్లాజాలోని వాల్మీకి బోయ సేవా సంస్థ కార్యాలయంలో నాయకులు కుబేర స్వామి ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా ఎన్నికైన తలారి కృష్ణ నాయుడు మాట్లాడుతూ జిల్లాలో సంస్థ బలోపేతానికి కృషి చేస్తూ అందరి సహకారంతో మెడికల్ క్యాంపులు తదితర సేవా కార్యక్రమాలు చేపడుతామన్నారు. కమిటీలో అసోసియేట్ అధ్యక్షులుగా మండ్ల వీర వసంత్, కోశాధికారిగా బోయ శివన్న, ఉపాధ్యక్షులుగా డాక్టర్ రాఘవేంద్ర రావు, రేముడూరు శ్రీనివాసులు, ఎల్. వెంకటేశ్వర్లు, రేవుల శ్రీనివాసులు, టి. కృష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శులుగా జి.నాగరాజు, జగన్నాథం, కోసిగి నాయుడు, ఎం.శ్రీనివాసులు, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు గా బి.శంకర్, మీనిగ రవిని ఎన్నుకున్నారు.



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న గౌరు వెంకటరెడ్డి

మినీ బాయ్స్‌లో కర్నూలు జిల్లా విజేత

ప్రజాశక్తి-కర్నూల్ స్పోర్ట్స్

రాష్ట్ర స్థాయి టెన్నిస్ వాలీ బాల్ మినీ జూనియర్ విభాగంలో కర్నూలు జిల్లా బాలుర జట్టు విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి పాల్గొన్నారు. ప్రపంచవ్యాప్తంగా క్రీడల్లో గెలుపొందిన విజేతలకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. క్రీడల్లో రాణించి ప్రపంచ వ్యాప్తగా అభిమానులను సంపాదించుకోవచ్చని, అంతటి ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు క్రీడలకు తమ వంతు సహాయ సహకారలు అందిస్తామని గౌరు వెంకటరెడ్డి అన్నారు. రెండు రోజుల పాటు కర్నూలు నగరంలోని ఆదర్శ విద్యా సంస్థల మైదానంలో నిర్వహించిన 9 వ రాష్ట్ర టెన్నిస్ వాలీ బాల్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. గౌరు వెంకట రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు బహుమతులను అందజేసారు. ఆదర్శ విద్యాసంస్థల డైరెక్టర్ హరికిషన్, పెరుగు పురుషోత్తం రెడ్డి, జిల్లా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ యాదవ్, రాష్ట్ర సంఘం కార్యదర్శి సాంబశివరావు, వరప్రసాద్, గురుమూర్తి, జిల్లా టెన్నిస్ వాలీబాల్ అధ్యక్షుడు సత్రం రామకృష్ణుడు, జిల్లా కార్యదర్శి ఈశ్వర్ నాయుడు, హరి ప్రసాద్ నాయుడు, నవీన్ నాగరాజు, కిరణ్ కుమార్, పాల్గొని విజేతలకు ట్రోఫీలతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. వ్యాయామ ఉపాధ్యాయులు జోసఫ్, భీమానాయుడు, మధు,మాధవి, నాగేశ్వరి, కళ్యాణి, దేవి, సుమలత, నజీమా, పాల్గొన్నారు.

విజేతలు వీరే : సీనియర్ పురుషుల విభాగంలో విశాఖ, కృష్ణ ,పశ్చిమగోదావరి. జిల్లాలు వరసగా మొదటి మూడు స్థానాలను కైవసం చేసుకున్నారు. సీనియర్ మహిళల విభాగంలో.. చిత్తూరు, తూర్పుగోదావరి, విశాఖ జట్లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలతో ట్రోఫిలను గెలుపొందారు. బాలుర యూత్ విభాగంలో.. విశాఖ ,పశ్చిమగోదావరి ,చిత్తూరు జిల్లాలు ..బాలికల విభాగంలో చిత్తూరు ,విశాఖ, తూర్పుగోదావరి జట్లు గెలుపు కైవసం చేసుకున్నారు. మినీ బాలుర విభాగంలో.. వెస్ట్ గోదావరి విశాఖ కర్నూలు జట్లు పసిడి , రజత, కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. బాలికల విభాగంలో ..చిత్తూరు విశాఖ ,వెస్ట్ గోదావరి జట్లు గెలుపొంది విన్నర్స్ ట్రోఫీలతో పాటు ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ సరికాదు

- పై అవగాహన కల్పిస్తూ శ్రీ చైతన్య విద్యార్థుల భారీ ర్యాలీ

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్



మాట్లాడుతున్న పాఠశాల ఎజిఎం సురేష్

మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం సరికాదని శ్రీ చైతన్య పాఠశాలల ఎజిఎం సురేష్ అన్నారు. సోమవారం స్థానిక బుధవారపేట శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులతో వాహనదారులకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పిస్తూ భారీ ర్యాలీ నిర్వహించామని పాఠశాల ప్రధానాచార్యులు మౌనిక తెలిపారు. ఈ ర్యాలీని శ్రీచైతన్య విద్యా సంస్థల ఏజీఎం సురేష్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించి మాట్లాడారు. రోడ్లపై వాహనాలు నడిపేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. అతివేగం పనికిరాదని, వాహనాలు నడుపూతూ చాలామంది యువకులు చరవాణిలో మాట్లాడడం మానుకోవాలన్నారు. పాఠశాల ప్రాంతీయ భాద్యులు వి.వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులు వాహనాలు నడపరాదని, రోడ్డుపై వెళ్ళేటప్పుడు ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. అనంతరం విద్యార్థులు బుధవారపేట లోని వీధులలో ప్లకార్డులు పట్టుకొని ట్రాఫిక్ నియమాల గురించి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ వీరయ్య ఆచారి, ఉపాధ్యాయులు రంగస్వామి, ఖాదిర్,ఇంద్రసేనా రెడ్డి, మహేష్, సురేఖ, నిర్మల, సుచరిత, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు: కాటసాని

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్



పథకాలు వివరిస్తున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కల్లూరు అర్బన్ 32 వ వార్డు 82వ సచివాలయం ముజఫర్‌నగర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కాలనీలోని ప్రతి గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న జనరంజక పాలన, అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో స్థానిక వార్డ్ కార్పొరేటర్ , స్టాండింగ్ కమిటి మెంబర్ సాన శ్రీనివాసులు, కార్పొరేటర్లు మిద్దె చిట్టెమ్మ, నారాయణరెడ్డి, దండు లక్ష్మీకాంత్ రెడ్డి, ఎరుకల వెంకటేశ్వర్లు, నాగలక్ష్మీరెడ్డి, నాయకులు వైజా బాలచంద్రారెడ్డి, కల్లూరు మండల జడ్‌పిటిసి ఆల ప్రభాకర్ రెడ్డి, వైసిపి నంద్యాల పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌సి సెల్ శివ, నాయకులు పెద్ద టేకూరు హనుమంతురెడ్డి, పర్ల సుంకన్న, మాబుసా, ఎల్లయ్య, 32వ వార్డులోని వైసిపి నాయకులు...గోపినాథ్, ఇస్మాయిల్, ఉస్మాన్, షెక్షావలి, రామన్న, గాబ్రియేల్,హోటల్‌బాష, కుళ్లాయమ్మ, ముళ్ల హుస్సేన్ సాహెబ్, అబ్దుల్లా, విద్యా కమిటీ చైర్మన్ రాజు(సిరాజ్), అనిమిరెడ్డి, సచివాలయ సిబ్బంది, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

కర్నూలులో అత్యధిక ఆన్‌లైన్ గ్రోసరీ స్టోర్‌గా' బిగ్‌బాస్కెట్'

బిజినెస్ హెడ్ హర్షజెట్టి వెల్లడి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్



నిత్యావసరాలను చేరవేసే వాహనం

నగరంలోని బిగ్‌బాస్కెటీర్లు 10వేలకు పైగా నిత్యావసర వస్తువుల నుంచి తమకు కావాల్సిన వాటిని ఎంచుకోవచ్చని , కర్నూలు లో బిగ్‌బాస్కెట్ కార్యక్రమాలను గురించి బిగ్‌బాస్కెట్ బిజినెస్ హెడ్ హర్ష జెట్టి మాట్లాడుతూ భారతీయ వినియోగదారుల గ్రోసరీ అవకాశాలను తెలుసు కోవడానికి తాము ఆసక్తి కనబరుస్తుంటామని పేర్కొంటామన్నారు. కర్నూలు ప్రజలకు మా సేవలను విస్తరించడం పట్ల సంతోషంగా ఉన్నామన్నారు. గత కొద్ది నెలలుగా తమ కార్యకలాపాలను గణనీయంగా విస్తరించగలుగుతున్నామని వెల్లడించేందుకు సంతోషంగా ఉందన్నారు. టాటా గ్రూప్‌కు చెందిన బిగ్‌బాస్కెట్ (www.bigbasket.com) ఇటీవలనే కర్నూలు మార్కెట్‌లో ప్రవేశించడంతో పాటుగా స్థానిక ప్రజల నుంచి అపూర్వ ఆదరణ పొందిందన్నారు. ఈ నగరంలోని ప్రజలు విస్తృత శ్రేణిలో ఉత్పత్తులను ఈ యాప్ ద్వారా ఆర్డర్ చేస్తున్నారని పేర్కొన్నారు. వీటిలో బియ్యం, పప్పులు, మసాలాలు, నూనెలు, వ్యక్తిగత సంరక్షణ, కిచెన్, నిత్యావసరాలు వంటివి కనీసం 6శాతం తగ్గింపుతో పొందుతున్నారు. అత్యంత వేగంగా విస్తరిస్తున్న బిగ్‌బాస్కెట్ యొక్క నెట్‌వర్క్‌కు తాజా జోడింపులో కర్నూలు ఒకటని, కర్నూలు, కరీంనగర్, రామగుండం వంటి టియర్2, టియర్3 నగరాలకు సైతం బిగ్‌బాస్కెట్ విస్తరిస్తుందన్నారు. సమయానికి తగు రీతిలో డెలివరీ అందించడం, ఎలాంటి ప్రశ్నలూ అడగని రిటర్న్ పాలసీ, సరసమైన ధరలతో పాటుగా విస్తృత శ్రేణి ఉత్పత్తుల లభ్యత వంటివి అత్యద్భుతమైన రీతిలో రిటెన్షన్ రేట్ కలిగి ఉండటంతో పాటుగా బాస్కెట్ సైజ్‌నూ కలిగి ఉందన్నారు. ఇవన్నీ కూడా ఇంటి వద్ద నుంచే పొందే సౌకర్యం, భద్రతను అందిస్తున్నాయన్నారు. ఇది మా వినియోగదారుల నుంచి డిమాండ్‌నువృద్ధి చేస్తుందన్నారు. మరిన్ని నగరాలకు విస్తరించడాన్ని లక్ష్యంగా చేసుకున్నామని తెలిపారు. గేట్‌వే ఆఫ్ రాయలసీమగా కర్నూలు ప్రసిద్ధి గాంచిందని, ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత ప్రాచుర్యం పొందిన ఐదవ పెద్ద నగరమని వివరించారు. ఈ కారణాల చేత బిగ్‌బాస్కెట్‌కు ఈ నగరం అత్యంత కీలకమైన మార్కెట్‌గా ఉందన్నారు. ఇంటి ముంగిటనే డెలివరీ వంటి అవకాశాలతో బిగ్‌బాస్కెట్ ఇప్పుడు ఎంచుకునేందుకు అనువుగా 10000కు పైగా ఎస్‌కెయులను అందిస్తుందన్నారు. వేగవంతంగా వస్తువులను డెలివరీ చేయడంతో పాటుగా ఆ వస్తువుల భద్రతకు సైతం భరోసా అందిస్తూనే రోజువారీ అవసరాలను సైతం తీర్చే ఉత్పత్తులను కలిగి ఉందన్నారు. బిగ్‌బాస్కెట్ ప్రస్తుతం భారతదేశవ్యాప్తంగా 400కు పైగా నగరాలలో తమ సేవలను అందిస్తుందన్నారు.

ప్రతిరోజూ నగరంలో అతి తక్కువ ధరలతో అత్యున్నత నాణ్యమైన ఉత్పత్తులను స్థిరంగా డెలివరీ చేయడం ద్వారా ఈ ఆన్ లైన్ గ్రోసరీ మార్కెట్ ఎన్నో మైలురాళ్లను సృష్టించిందన్నారు. ప్రతి నెలా 15 మిలియన్‌ల వినియోగదారుల ఆర్డర్లకు సేవలనందిస్తుంది. ఈ కంపెనీ యొక్క ప్రస్తుత ఆదాయం 1.2 బిలియన్ డాలర్లుగా నిలిచిందన్నారు.

ఆదోనిలో గృహ నిర్మాణాలు వేగవంతం కావాలి

జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

సామూహిక గృహ ప్రవేశాలకు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేలా మండల స్థాయి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు ఆదేశించారు. ఆదోని డివిజన్ పరిధిలో జరుగుతున్న గృహ నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా చూడాలని ఆయన ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లో నుండి జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్‌తో కలిసి మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు పథకాల అమలు అభివృద్ధి పనులపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రజా ప్రతినిధులు సూచించిన పనులకు సంబంధించి గ్రౌండ్ అయిన పనులను ఫొటోస్ తీసి అప్లోడ్ చేయాలన్నారు. నాడు–నేడుకు సంబంధించి పాఠశాలలో మౌలిక సదుపాయాలకు గాను ఎక్స్‌పెండిచర్ బుకింగ్ పై వివిధ శాఖల పురోగతిపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఎంపిడిఒలు నిత్యం ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్షలు నిర్వహించి పనులు పూర్తి చేయించాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలకు సంబంధించి పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయించేలన్నారు. చెత్త తయారీ కేంద్రాల నిర్మాణానికి సంబంధించి స్థలాలు గుర్తించిన వాటిని ఇంకా గ్రౌండింగ్ చేయని వాటి మీద చర్యలు తీసుకోవాలన్నారు. డ్వామాకు సంబంధించి లేబర్ టార్గెట్ పెంచే విధంగా ఎంపిడిఒలు కృషి చేయాలన్నారు. గ్రామ సచివాలయల సర్వీసులకు సంబంధించి సచివాలయ సర్వీసులు సంబంధించి మెరుగైన సేవలు అందించడానికి ఎంపిడిఒలు కృషి చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వే, పిఒఎల్‌ఆర్‌లో భాగంగా నిర్దేశించిన టార్గెట్ మేరకు పూర్తి చేయాలని ఆర్‌డిఒలు , తహశీల్దార్లను ఆదేశించారు. డిప్యూటీ తహశీల్దార్లతో కూడా వారాంతపు సమీక్షలు నిర్వహించాలని ఆదోని సబ్ కలెక్టర్‌కు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్న జడ్‌పిసిఇఒ నాసర రెడ్డి, సిపిఒ అప్పలకొండ, డిఆర్‌డిఎ పిడి వెంకట సుబ్బయ్య, హౌసింగ్ పిడి వెంకట నారాయణ, ఎస్ఎస్ఎ పిఒ వేణుగోపాల్, డిఇఒ రంగారెడ్డి, డిపిఒ నాగరాజు నాయుడు పాల్గొన్నారు.



కమిషనర్‌కు సమస్యలు వివరిస్తున్న బాధితులు

మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుంది

స్పందనలో కార్పొరేషన్ అధికారులకు వినతుల వెల్లువ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మురుగునీరు రోడ్లపై ప్రవేశిస్తుందని కాలువలో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని తొలగించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని నగరవాసులు కమిషనర్‌ను వేడుకున్నారు. కర్నూలు మున్సిపల్ హాల్‌లో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ ఎ. భార్గవ్ తేజ, అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా మమ తానగర్‌కు చెందిన నాగేశ్వరరావు తమ వీధిలో ఉన్న డ్రైనేజీ కాలువ పూడు కొని పోయి ఉన్నందున, మురుగు నీరు పొంగి రోడ్డు మీదికి వచ్చి దుర్వాసన , దోమల తాకిడి ఎక్కువైందని, దాని వలన తాము ఇబ్బంది పడుతున్నామన్నారు. ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని కోరారు. న్యూ కమలా నగర్‌కు చెందిన రాఘవేంద్రరావు తమ వీధిలో ఉన్న డ్రైనాజీ కాలువ పొంగి, తమ గృహం సమీపాన మురుగునీరు నిలిచిపోవుట వలన, తమ గృహం పునాదులు దెబ్బ తింటున్నాయని, అందువలన డ్రైనాజీ బాగు చేసి తమ సమస్యను పరిష్కరించ వలసిందిగా అభ్యర్థించారు. పలువురి నుంచి వినతులను స్వీకరించారు. స్పందనలో అదనపు కమిషనరు పివి.రామలింగేశ్వర్ ,డిప్యూటీ కమిషనర్ ఎస్‌వి. రమాదేవి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్ ఎస్ఇ. శేషసాయి , సానిటరీ సూపర్వైజర్ నాగరాజు, మేనేజర్ చిన్న రాముడు, ఇతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





బాధితుల నుంచి వినతులు స్వీకరిస్తున్న ఎస్‌పి రఘువీర్ రెడ్డి

కానరాని రైల్వే అభివృద్ధి

- కలగానే కొత్త లైన్లు - నేడు రైల్వే జిఎం పర్యటన

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఉమ్మడి కర్నూలు జిల్లాలో రైల్వే అభివృద్ధి కనిపించడం లేదు. కొత్త రైల్వే లైన్లు, పాత రైల్వే లైన్ల ఆధునీకరణ కలగానే మిగిలిపోతున్నాయి. మంగళవారం దక్షిమ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ కర్నూలులో పర్యటించనున్న నేపథ్యంలో జిల్లాలో కొరవడిన రైల్వే అభివృద్ధిపై కథనం...

రైల్వే ప్రాజెక్టులపై కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తోంది. పాత ప్రాజెక్టులకు నిధులు విడుదల చేయకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదు. కొత్త ప్రాజెక్టులను మంజూరు చేయడం లేదు. రైలు సదుపాయం సరిగ్గా లేని నగరంగా కర్నూలు సిటీ రైల్వే స్టేషన్ మిగిలిపోయింది. కర్నూలు సిటీ రైల్వే స్టేషన్ నుంచి విజయవాడ మీదుగా మచిలీపట్నం వరకూ రైలు ఉన్నప్పటికీ అది రెండు రోజులకు ఒకసారి నడుస్తోంది. దాన్ని రోజూ నడపాలన్న డిమాండ్ ప్రజల నుంచి వ్యక్తం అవుతోంది. ప్రస్తుతం ఆ రైలు స్పెషల్ రైలు పేరుతో ఉంది. దాన్ని ఎక్స్‌ప్రెస్‌గా మార్చితే సామాన్యులకు కూడా అందుబాటులో ఉంటుంది. కాచిగూడ నుంచి గుంటూరుకు నడిచే ఎక్స్‌ప్రెస్ రైలును విజయవాడ వరకూ పొడిగించాలని ప్రజల



నిలిచిపోయిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ

నుంచి డిమాండ్ వ్యక్తం అవుతోంది. కర్నూలు నుంచి నంద్యాలకు వెళ్లాలంటే డోన్ మీదుగా వెళ్లాల్సి వస్తుండటంతో సమయం ఎక్కువ పడుతోంది. కర్నూలు నుంచి ఓర్వకల్లు, పాణ్యం మీదుగా నంద్యాలకు కొత్తగా రైల్వే లైన్ వేస్తే ప్రయాణ సమయం తగ్గిపోనుంది. వాటితో పాటు జిల్లాలోని పుణ్యక్షేత్రాలను కలిపేలా మంత్రాలయం – కర్నూలు – శ్రీశైలం కొత్త రైల్వే లైన్ ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఎన్నో ఏళ్లుగా ఉంది. వీటిపై అధికారులు శ్రద్ధ పెడితే జిల్లాలో రైల్వే అభివృద్ధి కనిపించే అవకాశం ఉంది. వాటితో పాటు రైళ్లలో ప్రయాణించే వివిధ వర్గాల వారికి రైల్వే అందించే రాయితీలను గాలికి వదిలేశారు. గతంలో 60 ఏళ్లు దాటిన ప్రయాణికులకు రైళ్లలో 50 శాతం రాయితీ ఉండగా ఆ వయస్సును 70 ఏళ్లకు పెంచారు. జర్నలిస్టులకు సంబంధించి రైలు ప్రయాణంలో ఉన్న రాయితీని పూర్తిగా ఎత్తేశారు.

సాగని కోచ్ ఫ్యాక్టరీ..

కర్నూలు సమీపంలో ఏర్పాటు చేయనున్న రైల్వే కోచ్ తయారీ ఫ్యాక్టరీ పనులు ముందుకు సాగడం లేదు. మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని ఆలంపూర్ రోడ్లు, కర్నూలు జిల్లా పరిధిలోని ఇ.తాండ్రపాడు, పంచలింగాల పరిధిలో ఈ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. రూ.562 కోట్లతో 123 ఎకరాల్లో దాని ఏర్పాటు పనులను ప్రారంభించారు. 2020-21 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం రూ.30 కోట్లను దాని కోసం కేటాయించింది. ఈ ఏడాది రూ.58 కోట్లను కేంద్ర బడ్జెట్‌లో కేటాయించారు. అవసరమైన స్థాయిలో నిధులు కేటాయించకపోవడంతో ఈ రైల్వే కోచ్ ఫాక్టరీ పనులు ముందుకు సాగడం లేదు. కేవలం షెడ్లు మాత్రమే దర్శనమిస్తున్నాయి. ఈ ఫ్యాక్టరీ పూర్తయితే నెలకు 50 రైల్ కోచ్‌లను తయారు చేసే అవకాశం ఉంటుంది. ఆ ఫ్యాక్టరీ వల్ల వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. ఆ పరిశ్రమ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయక పోవడంతో ఆ వైపుగా అడుగులు పడటం లేదు.

ఉద్యోగం ఇప్పిస్తామని మోసం చేశారు..

- పోలీస్ స్పందనలో ఎస్‌పికి బాధితురాలు ఫిర్యాదు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

'ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని హైదరాబాదుకు చెందిన అశోక్, సనావుల్లా ఇద్దరు కలిసి నమ్మించి నా నుంచి రూ.43,50,000 తీసుకున్నారు. ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేశారు. న్యాయం చేయండి' అనినందికొట్కూరు టౌన్‌కు చెందిన ఉమాదేవి ఎస్‌పికి ఫిర్యాదు చేశారు. సోమవారం నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదిదారుల నుంచి 87 వినతులను ఎస్‌పి రఘువీర్ రెడ్డి స్వీకరించారు. 'ఐసీఐసీఐ బ్యాంక్ నుండి ఫోన్ చేస్తున్నామని చెప్పి గుర్తు తెలియని వ్యక్తి తరచూ వేధిస్తున్నాడు' అనినంద్యాల టౌన్‌కు చెందిన గీతాంజలి ఫిర్యాదు చేశారు. 'మా ఆస్తిని కాజేయాలనే ఉద్దేశంతో మా వదిన తన తమ్ముడు, వారి కుటుంబ సభ్యులు నన్ను, మా అమ్మను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు' అని బలపనూరు గ్రామానికి చెందిన శాంతమ్మ ఫిర్యాదు చేశారు. ఎస్‌పి మాట్లాడుతూ స్పందన కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో టౌన్ డిఎస్పి సి.మహేశ్వర్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ సెల్ డీస్పీ రామంజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిల్పా, ఎంపీ పోచా తదితరులు

పేదలకు మెరుగైన వైద్య సేవలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్రంలో ప్రతి పేదవారికి మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. సోమవారం నంద్యాలలోని 18వ వార్డు ఎన్జీవోస్ కాలనీలో ఒక కోటీ ఏడు లక్షల రూపాయలతో నిర్మించిన డాక్టర్ వై.యస్.ఆర్ పట్టణ అర్బన్ ఆరోగ్య కేంద్రంను ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రజల వద్దకే వైద్యమనే నినాదంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఎంపీ మాట్లాడుతూ ఎప్పుడూ లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి.నాగిరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, మున్సిపల్ కమిషనర్ రవీంద్రారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, వార్డు కౌన్సిలర్ దేశం సులోచన, నాయకుడు దేశం సుధాకర్ రెడ్డి, ఎపి ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు పాల్గొన్నారు.



స్పందనలో ప్రజల నుండి వినదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్, జెసి

ఫిర్యాదులు నాణ్యతతో పరిష్కంచండి

- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన దరఖాస్తులను సీరియస్‌గా తీసుకొని పరిష్కరించడంతోపాటు ఎంక్వయిరీ రిపోర్టును అప్లోడ్ చేయాలని ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది అర్హత లేకున్నప్పటికి రకరకాల సెలవుల్లో వెళ్తున్నారని, వారికి నోటీసులు జారీ చేసి వెంటనే విధుల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒలను ఆదేశించారు. మెటర్నిటీ లీవులో వున్న సిబ్బందిని మినహాయించి మెడికల్ లీవులో ఉన్న సిబ్బందిపై మెడికల్ బోర్డు రెఫర్ చేసి వివరాలు సేకరించాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఒకు సూచించారు. లేనిపక్షంలో సబార్డినేట్ సర్వీసెస్ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకుని సంబంధిత సిబ్బందిని తొలగించేందుకు కూడా వెనకాడేది లేదన్నారు. సచివాలయ ఫంక్షనరీస్‌పై ప్రతివారం సచివాలయ సిబ్బందితో సంబంధిత ఉన్నతాధికారులు సమావేశాలు నిర్వహించి కంట్రోల్లోకి తెచ్చుకోవాలన్నారు. ఆయుష్మాన్ భారత్ డేటా సేకరణకు సంబంధించి 15 మండలాల్లో 50 శాతానికి తక్కువగా ఉందని మంగళవారం సాయంత్రంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్పందన రెవెన్యూ సర్వీసెస్ సంబంధించి 47 దరఖాస్తులు రీఓపెన్ అయి పెండింగులో వున్నాయని, సంబంధిత ఆర్డీవోలు, తాసిల్దార్లు ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించేందుకు దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ కార్మికులకు వేతనాలు ఇవ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల జిల్లాలోని స్వచ్ఛభారత్ కార్మికులకు వేతనాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.ఏసురత్నం, జిల్లా నాయకులు వెన్న బాల వెంకట్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో 860 ప్రకారం రూ.10 వేలు వేతనం ఇవ్వాల్సి ఉండగా నెలకు రూ.6 వేలు మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. ఇచ్చే వేతనాలు కూడా నెల నెలా ఇవ్వకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం, గుర్తింపు కార్డులు, చీపుర్లు, మాస్కులు, బ్లౌజులు, సబ్బులు, నూనెలు, చెప్పులు, డ్రెస్సులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులపై రాజకీయ నాయకుల వేధింపులు లేకుండా ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు ఏసు రత్నం, బాల వెంకట్

2024 ఎన్నికల్లో పోటీకి సిద్ధం

- మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

2024 ఎన్నికల్లో పోటీకి తాను సిద్ధంగా ఉన్నానని మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. సోమవారం నంద్యాల పట్టణం సాయిబాబానగర్‌లో ఆయన నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. 1979లో తాను ఎమ్మెల్యేగా రాజకీయ రంగ ప్రవేశం చేశానని, ఈ ప్రాంతానికి నీళ్ల కోసం ప్రభుత్వాలతో ఘర్షణపడి తెప్పించామన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో ఈ ప్రాంతానికి రావాల్సిన నీటి వాటా లెక్క తేల్చాలని, కృష్ణా నీటి వాటా 811 టిఎంసిలుండగా అందులో మన వాటా 512 టిఎంసిలు, తెలంగాణ వాటా 299 టిఎంసిలని, 512 టీఎంసీలలో రాయలసీమ వాట ఎన్ని టీఎంసీలు ఇస్తారో లెక్క తేలాలన్నారు. దామాషా ప్రకారం దాదాపు 300 నుండి 350 టీఎంసీలు మనకు రావాల్సి ఉండగా అంత మేరకు ఇక్కడ ఉన్న నాయకులు సాధించలేకపోతున్నారన్నారు. శ్రీశైలం డ్యాంలో అంతర్భాగమైన సిద్దేశ్వర అలుగు నిర్మాణానికి అప్పుడే డిమాండ్ చేశామన్నారు. 1991లో ప్రధాని పివి నరసింహారావు కోసం సీటు త్యాగం చేశానని, ప్రధాని పీవీకి అవకాశం ఇస్తే దేశంలో నంద్యాలకు ఒక గుర్తింపు వస్తుందని, ఈ ప్రాంతానికి లబ్ది చేకూరుతుందనే ఉద్దేశంతో ఎంపి పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. గుంతకల్ నుండి గుంటూరు వరకు మీటర్ గేజి బ్రాడ్ గేజ్‌గా మారిందని, జాతీయ రహదారి ఏర్పాటు తదితర అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఏ పార్టీ తనకు టికెట్ ఇచ్చినా తాను నిలబడేందుకు సిద్ధమని, అది ఎమ్మెల్యేనా, ఎంపీనా అనేది ప్రజలే నిర్ణయిస్తారని, తనకు ప్రజల మద్దతు ఉందని, అందుకే తాను తిరిగి రాజకీయ పునఃప్రవేశం చేశానని తెలిపారు.



మాట్లాడుతున్న మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి



భారతీయ సంప్రదాయాలను మర్చిపోరాదు

ప్రజాశక్తి - నంద్యాల

భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను ఎన్నటికీ మర్చిపోరాదని ఎస్.నాగరాజ రావు, బాలసుబ్రమణ్యంలు పేర్కొన్నారు. సోమవారం నంద్యాల పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో గురు వందన్ చాత్ర అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్. నాగరాజ రావు, బాలసుబ్రమణ్యంలు పాల్గొని మాట్లాడారు. భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను ఈ తరం వాళ్లు మరచిపోకుండా, భారతదేశం ప్రత్యేకతను, విశిష్టత గురించి తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎంజివి.రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవిలత, విద్యార్థులు పాల్గొన్నారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి - అవుకు

మండలంలోని చెర్లోపల్లి పరిసర ప్రాంతాలలో పేకాట ఆడుతున్న ఏడు మందిని అరెస్టు చేసినట్లు ఎస్పై జగదీశ్వర్ రెడ్డి సోమవారం తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ సమాచారం మేరకు చెర్లోపల్లి గ్రామ సమీపంలో పేకాట స్థావరంపై దాడి చేసి ఏడుగురిని అరెస్టు చేసి, వారి వద్ద ఉన్న 8090 రూపాయల నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

శిరివెళ్లలో భారీగా పొగ మంచు

ప్రజాశక్తి - శిరివెళ్ల

శిరివెళ్ల మండలంలో సోమవారం ఉదయం 6 గంటల నుంచి 8:30 గంటల వరకు దట్టమైన పొగ మంచు కమ్ముకుంది. దీంతో రహదారులపై వెళ్లే వాహనదారులు లైట్లు వేసుకుని ప్రయాణించాల్సి వచ్చింది. నేషనల్ హైవేలో పొగమంచు కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఇబ్బందులు పడ్డారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని ఆర్.కొత్తూరు–ఎర్రగుడిదిన్నె రహదారిలో సోమవారం రెండు మోటార్ సైకిళ్లు ఢీకొన్న సంఘటనలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. గ్రామస్తులు వివరాల మేరకు రుద్రవరంకి చెందిన భగవాన్ ఆర్.కొత్తూరు వైపు నుంచి పొలంలో పనుల నిమిత్తం వెళ్తుండగా నల్లగట్ల గ్రామానికి చెందిన రామచంద్రుడు మోటార్ సైకిల్‌పై రుద్రవరం వస్తుండగా ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని 108లో నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పోతిరెడ్డి రామ సుబ్బారెడ్డి సేవా సమితి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండల ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు కొలిమిగుండ్లలో పోతిరెడ్డి రామసుబ్బారెడ్డి సేవాసమితి కార్యాలయాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కీర్తిశేషులు పోతిరెడ్డి రామసుబ్బారెడ్డి భార్య లక్ష్మీదేవమ్మ చేతుల మీదగా పేద మహిళలు వందమందికి చీరలను పంపిణీ చేశారు. అనంతరం సమితి అధ్యక్షులు పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో తమ తండ్రి రిటైర్డ్ హెచ్‌ఎం పోతిరెడ్డి రామసుబ్బారెడ్డి పేరుతో సేవా సమితి కొలిమిగుండ్లలో ప్రారంభం చేశామన్నారు. సలహాలు, సూచనలు ఇవ్వదలచిన వారు 9701037373 నెంబర్‌కు ఫోన్ చేసి తెలపాలని కోరారు. కార్యక్రమంలో పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కుటుంబ సభ్యులు, పోరెడ్డి రామకృష్ణారెడ్డి, బి భాస్కర్ రెడ్డి, వి ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి, వి కేశవ కృష్ణ, రంగారెడ్డి, శంకర్ రెడ్డి, సురేష్, పుల్లయ్య, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.




అహోబిలంలో వైభవంగా స్వాతి వేడుకలు

- అహోబిలేసుని సన్నిధిలో యువ హీరో పూరి ఆకాష్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో లక్ష్మీ నరసింహస్వామి జన్మనక్షత్రమైన స్వాతిని పురస్కరించుకొని స్వాతి వేడుకలు సోమవారం వైభవంగా జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు కాలినడకన తరలివచ్చి నవ నారసింహులను దర్శించుకున్నారు. ఎగువ అహోబిలంలో ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, అర్చక బందం వేద మంత్రోచ్చారణల మధ్య స్వాతి సుదర్శన హోమం నిర్వహించారు.

అహోబిలేశుని సన్నిధిలో యువ హీరో పూరి ఆకాష్ : ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం లక్ష్మీనరసింహస్వామిని యువ హీరో, డైరెక్టర్ పూరి జగన్నాథ్ కుమారుడు పూరి ఆకాష్ దర్శించుకుని పూజలు చేశారు. ఎగువ అహోబిల ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న స్వాతి సుదర్శన హోమంలో పాల్గొన్నారు.



సుదర్శన హోమంలో పాల్గొన్న యువ హీరో పూరి ఆకాష్

25న బంజారా సేవా సంఘం రాష్ట్ర స్థాయి సమావేశం

ప్రజాశక్తి - బనగానపల్లె

ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో కడప పట్టణంలోని వైఎస్సార్ ఆడిటోరియంలో ఈ నెల 25న స్థాయి సమావేశం జరగనున్నట్లు ఏఐబిఎస్–ఎస్ యువజన రాష్ట్ర అధ్యక్షులు ఎస్. వెంకట రమణ నాయక్ తెలిపారు. ఆదివారం పట్టణంలో ఈ నెల 25న కడపలో జరిగే ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం పోస్టర్లను వెంకటరమణ నాయక్ ఆధ్వర్యంలో సేవా సంఘం నాయకులు విడుదల చేశారు. జిల్లా అధ్యక్షులు కృష్ణ నాయక్, ఉపాధ్యక్షులు హెచ్. కృష్ణ నాయక్, నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

నేడు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ రాక

- నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులతో ముఖాముఖి

నంద్యాల అర్బన్ : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ నేడు నంద్యాలకు రానున్నారని, నంద్యాల జిల్లా వ్యాప్తంగా నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులతో సాయంత్రం నాలుగు గంటలకు శోభ హోటల్‌లో ముఖాముఖి మాట్లాడుతారని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐతోపాటు టిడిపి, సిపిఎం, కాంగ్రెస్, జనసేన పార్టీల ముఖ్య నేతలు పాల్గొంటారని తెలిపారు.

బ్యూటిఫికేషన్ పనులను కమిషనర్ పరిశీలన

నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల ఎస్‌బిఐ కాలనీలోని చిన్న చెరువు కట్ట పై జరుగుతున్న బ్యూటిఫికేషన్ పనులను మంగళవారం మునిసిపల్ కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి పరిశీలించారు. ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిశోర్ రెడ్డి బ్యూటిఫికేషన్‌లో బాగంగా చెట్లు నాటే కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో కమిషనర్ పరిశీలించారు. డిఇ మధు కుమార్, మునిసిపల్ ఏఈలు పాల్గొన్నారు.

తుమ్మలపెంట ఎంపిటిసి మృతి

కొలిమిగుండ్ల : మండలంలోని తుమ్మలపెంట ఎంపిటిసి యాతం నాగమ్మ (74) సోమవారం మృతి చెందారు. యాతం నాగమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కోలుకోలేక మృతి చెందారు. విషయం తెలుసుకున్న జడ్పిటిసి ఎర్రబోతుల ఉదయ్ భాస్కర్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ అంబటి గురువురెడ్డి, సీనియర్ నాయకులు పేరం సత్యనారాయణరెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు పులి ప్రకాష్ రెడ్డి, తోట మల్లేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో సుబ్బరాజు తదితరులు నాగమ్మ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. వారితో పాటు ఏపీవో గంగన్న, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

గ్రామాల్లో టిబిపై సర్వే

కోవెలకుంట్ల : కోయిలకుంట్ల క్లస్టర్ పరిధిలోని కోయిలకుంట్ల, సంజామల మండలం నట్ల కొత్తూరు గ్రామంలో టీబీపై సోమవారం నుండి టీబీ నివారణ సూపర్వైజర్లు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్లు పరమేశ్వర్ రెడ్డి, రవికుమార్, శివ కుమార్‌లు మాట్లాడారు. ఈ సర్వేను 2023 జనవరి 3వ తేదీ వరకు నిర్వహిస్తామన్నారు. ఇంటింటికీ తిరిగి ప్రజల నుంచి నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్ లకు పంపించి ఫలితాలను వెల్లడిస్తామని, పాజిటీవ్ వచ్చి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేస్తా మన్నారు. ఎస్ఎన్‌సి వాలంటీర్లు పాల్గొన్నారు.

అర్హులకు మాత్రమే ఇళ్ల పట్టాలివ్వాలి

పాణ్యం : మండలంలో అర్హత కలిగిన వారికే ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు వనం వెంకటాద్రి, రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షులు బత్తిని ప్రతాప్‌లు డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ మండలంలో అర్హత లేకున్నా అధికార పార్టీ నాయకుల అండదండలతో గ్రామంలో ఒకే కుటుంబంలో రెండు, మూడు ఇస్తున్నారని చెప్పారు.

ఫిబ్రవరి 28లోగా లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి

- జిల్లా ఖజానా శాఖ అధికారిణి లక్ష్మీదేవి



నంద్యాల కలెక్టరేట్ : పెన్షన్‌దారులందరూ జనవరి 1 నుండి ఫిబ్రవరి 28వ తేదీ లోపు సబ్ ట్రెజరీ కార్యాలయాల్లో ఫిబ్రవరి 28వ తేదీలోగా లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలని జిల్లా ఖజానా అధికారిణి లక్ష్మీదేవి సూచించారు. సోమవారం ఆమె తన ఛాంబర్‌లో ప్రజాశక్తితో మాట్లాడుతూ లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించకపోతే మార్చి నెలకు సంబంధించి పెన్షన్ రాకపోయే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి పెన్షన్ దారులు తప్పనిసరిగా లైఫ్ సర్టిఫికెట్లను సబ్ ట్రెజరీ కార్యాలయాల్లో సమర్పించాలన్నారు. ఎవరైనా అతి వృద్ధాప్యంలో ఉన్నా, ఆస్పత్రిలో ఉన్నా వారి కుటుంబ సభ్యులు, బంధువులు వచ్చి సబ్ ట్రెజరీలో కలవాలని సూచించారు. జిల్లాలో ఫ్యామిలీ పెన్షనర్లు ఎవరైనా గతంలో నామినేషన్ల (నామిని) పత్రాలు ఖజానా శాఖలో సమర్పించకుంటే వెంటనే వారు కూడా సమర్పించాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో ప్రముఖ కంటి వైద్యుడికి గాయాలు

ప్రజాశక్తి - నంద్యాల

హైదరాబాద్–కర్నూల్ జాతీయ రహదారిలోని ఉండవల్లి పోలీస్ స్టేషన్ సమీపంలో నంద్యాల పట్టణానికి చెందిన ప్రముఖ కంటి వైద్య నిపుణుడు నయన భాస్కర్ రెడ్డి, కుటుంబ సభ్యులు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. డాక్టర్ సమీప బంధువు పుణ్యవతి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. నయన భాస్కర్ రెడ్డి సతీమణికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడ్డ వీరు కర్నూలు పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలిసిన ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ కర్నూలుకు వెళ్లి వారిని పరామర్శించారు. అనంతరం వారు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు వెళ్లారు.

వివేకానంద విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ

నంద్యాల అర్బన్ : నంద్యాలలోని స్వామి వివేకానంద సెంటర్‌లో ఆయన కాంస్య విగ్రహ ప్రతిష్టాపనకు ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, విగ్రహ దాత డా.జి.రామకృష్ణారెడ్డిలు సోమవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో వైద్యం నాగేంద్ర, నెరవాటి అమర్నాథ్, అలువాల సత్యనారాయణ, నిమ్మకాయల సుధాకర్, గంగిశెట్టి శ్రీధర్, చలం బాబు, ఎంజివి.రవీంద్రనాథ్, దమాం శంకర్, చింతలపల్లె వాసు, మేడిశెట్టి కిరణ్ కుమార్, కటకం నాగదీపు పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే





సాయి ధీరజ్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎంఎస్ అన్సర్ బాష

సాయి ధీరజ్ మృతి పట్ల పలువురు సంతాపం

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రిలోని చిన్న మకానం కాలనీకి చెందిన కామిశెట్టి సాయి ధీరజ్ (22) గుజరాత్ రాష్ట్రంలోని బరోడాలో ఈతకెళ్లి మృత్యువాత పడ్డాడు. బరోడా నుండి సాయి ధీరజ్ మృతదేహాన్ని సోమవారం చాగలమర్రికి తీసుకొచ్చారు. సాయి ధీరజ్ మృతి పట్ల మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, నియోజకవర్గ టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ఫోన్‌లో కామిశెట్టి మధును ఓదార్చి ధైర్యం తెలిపారు. టిడిపి, వైసిపి, ఆర్యవైశ్య సంఘం నాయకులు, పలువురు సంతాపం వ్యక్తం తెలిపారు. టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ బాష, టిడిపి మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి ధీరజ్ మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే టిడిపి నాయకులు కొలిమి షరీఫ్, నంద్యాల జిల్లా టిడిపి సెల్ స్టోర్ వర్షన్ సల్ల నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి ఆలంపా గారి హనీఫ్, పట్టణ ఉపాధ్యక్షులు ముల్ల షాబుల్ మహేష్దీన్, టిఎన్ఎస్ఎ కార్యదర్శి గుత్తి నరసింహులు, మౌలాలి, జెట్టి నాగరాజు, ముల్లా గఫార్, ముల్లా అఖిముద్దీన్, నంద్యాల పార్లమెంట్ మైనారిటీ సెల్ నాయకులు ఎస్ఎండి రఫీద్దీన్ షాబా బషీర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు బాబు, తదితరులు సంతాపం వ్యక్తం తెలిపారు.

రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయండి : ఎంపిపి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్



మాట్లాడుతున్న ఎంపిపి డి చిన్న సంజీవరెడ్డి

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజును పురస్కరిం చుకొని ఈనెల 21వ తేదీన బండి ఆత్మకూరు ప్రాథమిక వైద్యశాల నందు నిర్వహించే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఎంపిపి చిన్న సంజీవరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రక్తదాన శిబిరాన్ని వైసిపి శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి కేక్ కట్ చేసి ప్రారంభిస్తారని తెలిపారు.

వైసిపి నాయకుల దాడులు దుర్మార్గమైన చర్య : టిడిపి

ప్రజాశక్తి - కొత్తపల్లి

టిడిపి నాయకులపై వైసిపి నాయకులు దాడులు చేయడం దుర్మార్గమైన చర్య అని టిడిపి నాయకులు శివారెడ్డి, నాగ శేషన్న, కొలనుభారతి మాజీ చైర్మన్ లింగ స్వామి గౌడ్ తెలిపారు. సోమవారం విలేకరులతో వారు మాట్లాడుతూ మాచర్లలో టిడిపి నాయకులపై, వారి ఇళ్లపై వైసిపి నాయకులు దాడులు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ పుల్లన్న, శేఖర్, శంకర్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే



పథకాల బుక్లెట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఆర్థర్

ప్రజాశక్తి - బనగానపల్లె

అర్హులైన పేదలందరికీ వైసిపి పాలనలో సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని జోలాపురం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి జగనన్న సంక్షేమ పథకాల బుక్లెట్లను పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఎంత లబ్ధి పొందారో ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలో ఉండి ప్రజా సమస్యలను ప్రజాప్రతినిధులు తెలుసుకోవాలనే లక్ష్యంతోనే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సిఎం చేపట్టారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఏ గ్రామానికి వెళ్లినా ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శివరామయ్య, వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, నాయకులు గడ్డం వెంకటేశ్వర రెడ్డి, జోలాపురం నాయకులు కతాల తిరుపాల్, పల్లె తిరుపతయ్య, పేరం చిన్న నరసింహుడు, శ్రీపతి నారాయణ, బిల్లా రాముడు, సాధనగిరి నాగార్జున రెడ్డి, శివారెడ్డి, ప్రతాపరెడ్డి, సుధాకర్, మదన్ మోహన్ రెడ్డి, రాఘవేంద్ర, వెంకటేశ్వర్లు, గోపాల్, మధు, ఓబులేసు, శ్రీరాములు, రాముడు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **పాములపాడు :** గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం అని నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. సోమవారం నాడు మండలంలోని వాడల గ్రామంలో గడపకు గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వం నుండి పొందిన పథకాలను వివరించారు. రోడ్లు, పక్కా గృహాలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి స్థానికులు తీసుకురాగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశించా రు. కార్యక్రమంలో తహశీల్దార్ రత్న రాధిక, ఎంపీడీవో సుమిత్రమ్మ, సర్పంచులు మాణిక్యమ్మ, మౌలాలి, వరప్రసాద్, లత, వైసిపి మండల నాయకులు రామలింగేశ్వర్ రెడ్డి, బాల ఈశ్వర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, డైరెక్టర్ రామసుబ్బయ్య, అంబయ్య, రాజన్న, స్వామి దాసు, బంగారు బాష, తిరుపతయ్య, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థి జీవితాల్లో వెలుగుల కోసం గురుకులాలు : ఎంపిపి

ప్రజాశక్తి - బేతంచెర్ల

పేద విద్యార్థిని, విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపడానికే బీసీ రెసిడెన్షియల్ స్కూల్ ఉన్నాయని బేతంచెర్ల మండల కేంద్రంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చొరవతో ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని బేతంచెర్ల మండల ఎంపిపి బుగ్గన నాగభూషణం రెడ్డి అన్నారు. బేతంచర్ల మండల కేంద్రంలోని వైసీపీ కార్యాలయం నందు రెసిడెన్షియల్ స్కూల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఎంపిపిని సోమవారం కలిసి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపిపి నాగభూషణం రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదివే విషయంలో తల్లిదండ్రులు కూడా తమ వంతు బాధ్యతగా వ్యవహరించి, ఉపాధ్యాయులకు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు బొద్దుల రమేష్, ఎం శేఖర్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



ఎంపిపిని సన్మానిస్తున్న దృశ్యం

వివాహ వేడుకల్లో ప్రముఖులు



నూతన వధూవరులతో మాండ్ర శివానందరెడ్డి

ప్రజాశక్తి - నందికొట్కూరు

పట్టణంలోని ఏబీఎం పాలెంకు చెందిన బొల్లెద్దుల ప్రభాకర్ అనసూయమ్మ కుమారుడు రవీంద్రబాబు పెళ్లి వేడుకకు నంద్యాల టిడిపి పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులైన రవీంద్ర బాబు, మానస (యశోద)లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలోజయ సూర్య, కళాకార్, బోల్లెద్దుల రాజన్న, నిమ్మకాయల రాజు, ప్రవీణ్ రగడ, కాటే పోగు వంశీ, కాటేపోగు సుంకన్న, లాలు, ప్రేమ్, సత్యం, సురేష్, నిరంజన్, నాగేంద్ర, నాయకులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి

నందికొట్కూరు ముస్లిం మైనారిటీ తాలుకా అధ్యక్షులు అబూబక్కర్ కుమార్తె, అల్లుడు అబ్దుల్లా రిసెప్షన్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. వైసిపి నాయకులు ఉస్మాన్ బేగ్, శ్రీ నంది జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ బద్దుల కాంత్, కౌన్సిలర్ లాలు ప్రసాద్, తదీతరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు ప్రారంభమైన స్పందన

- ఆరు నెలలుగా 'విసి' రిపేరి
- స్పందనలో కాలి కుర్చిలు దర్శనం

ప్రజాశక్తి - పగిడ్యాల

వీడియో కాన్ఫరెన్స్ యంత్రాన్ని మరమ్మతులు చేయించి ఆరు నెలల తర్వత ఎట్టకేలకు సోమవారం 'వీసి' నిర్వహిస్తు స్పందన కార్యక్రమం నిర్వహించారు. పగిడ్యాల తహశీల్దార్ కార్యయలంలో గత ఆరు నెలల నుంచి విసి రిపేరికావడం తో నందికొట్కూరు తహశీల్దార్ కార్యయలంలో జరుగు స్పందనకు పగిడ్యాల మండల అధికారులు హజరైయ్యేవారు. దీంతో మండల ప్రజలు సమస్యల పరిష్కరం కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోన్నారు. సోమవారం స్పందన కార్యక్రమం ప్రారంభమైది.. కానీ స్పందన కార్యక్రమంలో కాలి కుర్చిలు దర్శనం ఇచ్చాయి. ప్రతి సోమవారం మండల కేంద్రంలో ప్రజల సమస్యల పరిష్కరం కోసం స్పందన నిర్వహించి ప్రజల నుంచి సమస్యల వినతులు స్వికరించి పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినా.. మండల అధికారులు మాత్రం ప్రభుత్వ ఆదేశాలను బెఖాతర్ చేస్తు స్పందనకు హజర్ కాకపోవడం విచారకరం. విసి రిపేరి వల్ల ఆరు నెలల నుంచి స్పందన కార్యక్రమం నిర్వహించాక పోగా ఎలగొఅలాగ స్పందన నిర్వహిస్తున్నారని తెలుసుకోని తమ సమస్యలు పరిష్కరిస్తరని కార్యలయని వస్తే స్పందనలో ముగ్గురే అధికారులు కనపడుతుండంతో సమస్యల పరిష్కరానికి వచ్చిన ప్రజలు చూసి అసహనం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారులు స్పందించి అధికారులందరూ హజరైయ్యేవిధంగా చర్యలు తీసుకోవలని మండల ప్రజలు కోరుతున్నారు.



కాలి కుర్చిలు దర్శనం ఇస్తున్నా దృశ్యం



విటి.విష్ణు ను సత్కరిస్తున్న శ్రీ సుధ పాఠశాల యాజమాన్యం

అంతర్జాతీయ క్రికెట్‌కు శ్రీ సుధ విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-డోన్

నంద్యాల జిల్లా డోన్ పట్టణంలోని స్థానిక శ్రీ సుధ సిబిఎస్ఇ పాఠశాల తొమ్మిదవ తరగతి విటి.విష్ణు 2023 జనవరిలో శ్రీలంకలో జరిగే అంతర్జాతీయ క్రికెట్ అండర్- 17కు ఎంపియ్యాడు. విటి. విష్ణు మొదట రాష్ట్రస్థాయిలో జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి, జాతీయస్థాయిలో పంజాబ్‌లో జరిగిన అండర్ -17 మ్యాచ్ నందు ఉత్తమ ప్రదర్శన కనభరిచాడు. దీంతో అంతర్జాతీయ మ్యాచ్‌కు ఎంపికయ్యాడు. ఈ మేరకు సోమవారం నాడు శ్రీ సుధ పాఠశాల యాజమాన్యం సుదర్శన్, వేణుగోపాల్, సుధాకర్, సూర్యనారాయణ లు ఎంపికైన విద్యార్థి విటి. విష్ణును, వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం సుదర్శన్, వేణుగోపాల్, సుధాకర్, సూర్యనారాయణ మాట్లాడుతూ శ్రీలంకలో జరిగే మ్యాచ్లో అద్భుత ప్రతిభ కనబరిచి, భవిష్యత్తులో భారత క్రికెట్‌కు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామ్, ఫిజికల్ డైరెక్టర్ రహిమాన్, షాషావలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - చాగలమర్రి

పట్టణంలోని చింతలచెరువు రస్తాలో అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉంచిన 45 బస్తాల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఇన్‌చార్జ్ ఎస్సై సత్యనారాయణ సోమవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు చాగలమర్రిలోని చింతలచెరువు రస్తాకు చెందిన ఉసేన్ బాషా ఏపి 22 వై 3723 నంబరుగల బొలెరో గూడ్సు వాహనంలో ఆళ్లగడ్డకు తరలించేందుకు సిద్ధంగా ఉంచిన 45 బస్తాల్లోని 2 టన్నుల రేషన్ బియ్యంను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వాహనాన్ని సీజ్ చేసి, రేషన్ బియ్యంను రెవెన్యూ అధికారులకు అప్పగిస్తున్నామని ఎస్ఐ వివరించారు. ఉసేన్ బాషపై కేసు నమోదు చేశామని వివరించారు.



పిఇటిని వెంటనే సస్పెండ్ చేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - కొత్తపల్లి

మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్న కేజీబీవీ బాలికల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిపై దాడి చేసిన పిఇటి టీచర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కే దినేష్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ కేజీబీవీ బాలికల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినిపై పాఠశాలలో ఉన్న వ్యాయామ ఉపాధ్యాయురాలు చెంపపై విచక్షణ రక్తంగా కడ్డీతో కాల్చడం బాధాకరమైన విషయం అన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రేమ్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారికి చర్చి స్థలాన్ని ఇవ్వలేము

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

నంద్యాల నుండి కల్వకుర్తి వరకు జాతీయ రహదారి నిర్మాణానికి పార్నపల్లి గ్రామానికి చెందిన సిఎస్ఐ చర్చి స్థలాన్ని ఇవ్వలేమని సంఘ పెద్దలు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం నాడు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సంఘ పెద్దలు బాలపుల్లన్న, యోహాన్, లింగన్న మాట్లాడుతూ చర్చి స్థలం జాతీయ రహదారిలో పోతే తమకు ప్రార్థన స్థలం ఉండదని తమకోసం ప్రత్యేకంగా చర్చి స్థలం కేటాయించ దానికి స్థలం లేదని జాతీయ రహదారిలో చర్చిపోకుండా అధికారులు కాపాడాలని కోరారు. ప్రజాసంఘాల నాయకులు రత్నమయ్య మాట్లాడుతూ చర్చి స్థలంలో సర్వే పనులు నిలుపుదల చేసి, పెగ్ మార్కింగ్ పనులను ఆపివేయాలని పేర్కొన్నారు. అనంతరం వినతి పత్రాన్ని తహశీల్దార్ ఉమా రాణికి అందజేశారు. కార్యక్రమంలో జిఎస్ఐ సంఘ పెద్దలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి పొదుపు సంఘాలు కృషి చేయాలి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

గ్రామాభివృద్ధికి పొదుపు సంఘాలు కృషి చేయాలని వెలుగు ఏపిఎం రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మండలంలోని పొదుపు సంఘాల గ్రామైక్య సంఘం అధ్యక్షులకు నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం బండి ఆత్మకూరులో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ రూరల్ లైవ్ వుడ్ మిషన్ ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక తయారు చేయటం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. స్వయం సహాయక బృందాలు గ్రామ అభివృద్ధి కూడా బాటలు వేయాలనే ఆకాంక్షతో భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక చూసుకునుటకు ఏబీఎన్ రాజశేఖర రెడ్డి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు వెంకటసుబ్బయ్య, సుకూర్, సువర్ణ, రాహెల్ బాషా, తెలుగు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాపుల లైసెన్సులు రద్దు

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండలంలోని తిమ్మనాయునిపేట గ్రామంలోని సుబ్రహ్మణ్యేశ్వర, గోవర్ధన రాజు ఎరువుల దుకాణాల లైసెన్సులు రద్దు కోసం ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. సోమవారం మాట్లాడుతూ ఈ షాపులను తనిఖీ చేయగా స్టాక్ రికార్డులు, బిల్లు పుస్తకాలు సరిగ్గా లేవన్నారు. తనిఖీలో విఏఏ నవీన్ తేజ, తలారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాలు తనిఖీ : మండలంలోని నందిపాడు, తిమ్మనాయుని పేటలోని రైతు భరోసా కేంద్రాలను ఎఒ పవన్ కుమార్ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం రైతు భరోసా మాగజైన్‌లు ఒక్కొక ఆర్బికెకి 15 చొప్పున రైతులతో కట్టించాలని అవగాహన కల్పించారు. గ్రామ వ్యవసాయ సిబ్బంది సుప్రియ, నవీన, రైతులు పాల్గొన్నారు.

అర్హులకు మాత్రమే ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - పాణ్యం



అర్హత కలిగిన వారికి ఇళ్ల పట్టాలివ్వాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు వనం వెంకటాద్రి, ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఆర్‌విఎఫ్, ఎఐఎఫ్‌బి పాణ్యం మండలంలో అర్హత కలిగి ఉన్న నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా అర్హత లేకున్నా అధికార పార్టీ నాయకుల అండదండలతో గ్రామంలో ఒకే కుటుంబంలో రెండు, మూడు, ఇళ్లు ఇస్తూ నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారన్నారు. రీ సర్వే చేసి నిజమైన లబ్ధిదా రులకు ఇళ్లు ఇవ్వాలని తహశీల్దార్‌కు వినతిపత్రం



క్రీడ పోటీలు ప్రారంభిస్తున్న జడ్పి చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి



పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



క్రీడాకారులతో ఎమ్మెల్యే గంగుల తదితరులు



జుపాడు బంగ్లా: మహిళలకు పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

క్రీడల్లో గెలుపోటములు సహజం

జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి - సిఎం జగన్ పుట్టినరోజును పురష్కరించుకొని క్రీడలు

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

క్రీడల్లో గెలుపోటమలు సహజమని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డి ఈ నెల 21న పుట్టినరోజు సందర్భంగా కొలిమిగుండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి కబడ్డీ పోటీలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో రాణించిన వారికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు. విద్యార్థులు క్రీడల వైపు మొగ్గు చూపాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, నేటి ఓటమి రేపటి విజయానికి నాంది అన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి, సీనియర్ నాయకులు పేరం సత్య నారాయణ రెడ్డి, మీర్జాపురం సర్పంచ్ లాయర్ మహేశ్వర్ రెడ్డి, కలవటాల తిమ్మారెడ్డి, ఎర్రగుడి యాపర్ల వెంకటేశ్వర రెడ్డి, సర్పంచి కంబగిరి స్వామి, మండల ఉపాధ్యక్షుడు ఎస్.కృష్ణారెడ్డి, పాఠశాల హెచ్ఎం సోమశేఖర్, ఉపాధ్యాయులు, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి : ఎమ్మెల్యే

బనగానపల్లె : విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని నెహ్రూ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ఈ నెల 21న సిఎం జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ స్థాయిలో కబడ్డీ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో బనగానపల్లె, అవుకు, కొలిమిగుండ్ల, సంజామల, కోవెలకుంట్ల ఎంఇఒలు స్వరూప, శ్రీధర్ రావు, భాష, సక్రు నాయక్, తిమ్మారెడ్డి, ఎస్సై శంకర్ నాయక్, నెహ్రూ విద్యాసంస్థల డైరెక్టర్లు కోడూరు కమల్ తేజ రెడ్డి, కోడూరు రవితేజ రెడ్డి, వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, మండల కన్వీనర్ గుండం నాగేశ్వరరెడ్డి, నాయకులు బండి బ్రహ్మానందరెడ్డి, ఎమ్మార్పీలు సుధాకర్ రావు, శివరామ మద్దిలేటి, ప్రసాద్, సుబ్బలక్ష్మి, క్రీడల కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, పిఇటిలు, పీడీలు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ కాటసాని ఓబుల్ రెడ్డి

నెహ్రూ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో సిఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా నియోజకవర్గ స్థాయి బాలుర, బాలికల విభాగాల్లో జరిగిన కబడ్డీ పోటీల విజేతలకు కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కాటసాని ఓబుల్ రెడ్డి నగదు బహుమతులు, ట్రోఫీలు ప్రదానం పంపిణీ చేశారు. ఎంఇఒ పి.స్వరూప, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీల్లో విజేతగా పెట్టికోట జట్టు

సంజామల : మండలంలోని నొస్సం గ్రామంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్కిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో పెట్టికోట జట్టు విజేతగా నిలిచింది. బనగానపల్లె నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు నొస్సంలో నిర్వహిస్తున్నారు. పెట్నికోట మొదటి బహుమతి రూ.10 వేలు, బనగానపల్లి జట్టు రెండో బహుమతి రూ.5 వేలు, చేర్లోపల్లె జట్టు మూడో బహుమతి రూ.3 వేలు, నాల్గో బహుమతి రూ. వెయ్యి కైవసం చేసుకున్నారు.

విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరం : ఎమ్మెల్యే

ఆళ్లగడ్డ : విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని స్థానిక వైపిపిఎం ప్రభుత్వ కళాశాల క్రీడా మైదానంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో తాలూకాస్థాయి క్రీడా పోటీలను ఏర్పాటు చేశారు. క్రీడా పోటీలకు ఎమ్మెల్యే గంగుల హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుని ప్రారంభించారు. పుట్లాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, మర్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ గోపవరం నరసింహారెడ్డి, చాగలమర్రి మండల పరిషత్ అధ్యక్షులు వీరభద్రుడు తదితరులు పాల్గొన్నారు.

జూపాడుబంగ్లా : సీఎం వైఎస్ జగన్ పుట్టినరోజును పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాల్లో మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మ్యూజిక్ చైర్ పోటీలను ఏపీఎం అంబమ్మ, మండల సమాఖ్య అధ్యక్షురాలు గంగావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళలకు సున్నా వడ్డీ, అమ్మ ఒడి పథకాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఈ నెల 21న బహుమతులు ప్రదానం చేస్తామని చెప్పారు. **వెలుగోడు :** సిఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి కబడ్డీ పోటీలు ఏర్పాటు చేశారు. పోటీలలో గెలిపొందిన విజేతలకు ఎంపీపీ లాలం రమేష్, తిరుపం రెడ్డి, అంబాల ప్రభాకర్ రెడ్డి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల జైపాల్, వైసీపీ నసురుద్దీన్, విజయభాస్కర్ రెడ్డి, షంషీర్ అలీ, రాజేష్, గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు. **పగిడ్యాల :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజును పురష్కరించుకోని పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా పోటీలను పాఠశాల మైదనంలో సర్పంచి శేషన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచు మాట్లాడారు. ఈ నెల 21న బహుమతులు ప్రదానం ఉంటుందన్నారు. కార్యమ్రంలో ప్రదానోపాధ్యాయులు మదు సుధన్ రావు, పిడి కృష్ణ, పిఈటి రాగన్న, పీతాంబర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు అనుసరించాలి

ప్రజాశక్తి - ఆత్మకూర్

రైతులు తమ పంటల విషయంలో వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని నంద్యాల డిఆర్సి అధికారి డాక్టర్ హేమలత అన్నారు. సోమవారం ఆత్మకూరు మండలంలోని కొత్త రామపురం గ్రామంలోని పంట పొలాలను పరిశీలించి, రైతులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బికే రాజమ్మ, రైతులు పాల్గొన్నారు.

జీసస్ భోదనలు అనుసరణీయం : ఎంపిపి

ప్రజాశక్తి - బేతంచెర్ల

జీసస్ బోధనలు అనుసరణీయం అని బేతంచెర్ల మండల ఎంపిపి బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి అన్నారు. బేతంచర్ల పట్టణము బనగానపల్లె రోడ్డులోని కస్తూర్బా ఉన్నత పాఠశాల సమీపంలో నూతనంగా నిర్మించిన యేసు క్రీస్తు ప్రత్యక్షత ప్రార్థన మందిరం ప్రారంభోత్సవం మందిరం దైవ సేవకులు డిటిటీసి క్రిస్టఫర్ ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, ముస్లిం మైనార్టీ జిల్లా నాయకులు మూర్తి జావలి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. హోసన్నా ప్రార్థన మంది రం సేవకులు బ్రదర్ సామ్యూల్ శాలెం, ప్రార్థన మందిరం డివీఎస్ ప్రసాద్, కల్వరి టెంపుల్ సేవకులు శేఖర్, యాకోబు ఎలీషా, యోహాను, ప్రసాదు, పకీరయ్య పాల్గొన్నారు.

24న జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

క్రిస్మస్ పండుగ సందర్భంగా బెలుం గ్రామంలో సిఎస్ఐ చర్చి పెద్దల ఆధ్వర్యంలో ఈ నెల 24న జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సోమవారం తెలిపారు. నిర్వాహకులు మాట్లాడుతూ విజేతలకు మొదటి బహుమతి రూ.10,116 సిఐ బి.బాల మద్దిలేటి, రెండో బహుమతి రూ.8,2016 మారం సత్యం భార్య సర్పంచి మారం నీలమ్మ, మూడో బహుమతి రూ.5,016 కొలిమిగుండ్ల గాంధీ, నాలుగో బహుమతి రూ.3,016 మారం బాలయ్య, ఏసయ్యలు ప్రదానం చేస్తారన్నారు. పోటీలో పాల్గొన్న దలచిన వారు ఈ నెల 23వ తేదీ సాయంత్రం 6 గంటలకు 200 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని, వివరాలకు సెల్ 9652563600, 6304988830, 9676581086, 9494464733 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు

బడి పిల్లలతో పనులు తగదు : గాలి రవిరాజ్

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

నంద్యాల పట్టణంలోని రోజా కుంట వద్ద గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో సిమెంట్ గోడలకు వాటర్ క్యూరింగ్, చెత్త కొట్టించడం, బండలు తుడిపించడం తగదని, ఈ పనులు చేయిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ (యంయల్) రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నంద్యాల నడిబొడ్డున వున్న మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్‌లో వున్న స్కూల్లో ఇలాంటి సంఘటనలు జరుగుతాయని, విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

క్షయపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి - పాములపాడు

క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకో వాలని మండల వైద్యాధికారి నాగలక్ష్మి దేవి అన్నారు. మండలంలోని ఇస్కాల గ్రామం నందు సబ్ నేషన్ సర్టిఫికేషన్ సర్వే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారిని మాట్లాడుతూ టిబిపై ఇంటింటి సర్వే 15 రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మౌలాలి, సీనియర్ టిబి ట్రీట్మెంట్ సూపర్వైజర్లు కల్లూరి పెద్ద మస్తానయ్య, చెరుకు రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

విజన్ బిల్డింగ్ శిక్షణ కార్యమ్రం ప్రారంభం

ప్రజాశక్తి - పగిడ్యాల

మండలంలోని పొదుపు సంఘాల ఆద్యక్షులకు విజన్ బిల్డింగ్ శిక్షణ కార్యమ్రాని సోమవారం ఎంపిడిఒ వెంకటరమణ జ్యోతిని వెలిగించి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడారు. గ్రామాలలోని పొదుపు సంఘాల అధ్యక్షులు శిక్షణ పొందిన అనంతరం మీ సంఘులు అభివృద్ధి చేసుకోవలని సూచించారు. ఈ కార్యమ్రంలో ఇఒఆర్‌డి పుల్లయ్య,ఎపిఎంలు కృష్ణమూర్తి,శ్రీనివాసులు,సిసిలు, సంఘం ప్రతి నిధులు పాల్గొన్నారు.



జ్యోతిని వెలిగిస్తున్న ఎంపిడిఒ వెంకటరమణ



ప్రారంభిస్తున్న ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ

టేబుల్ టెన్నిస్ అకాడమీ ప్రారంభం

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాలలోని చామకాలువ సెంటర్ దగ్గర సౌజన్య ఫంక్షన్ హాల్ సమీపంలో టేబుల్ టెన్నిస్ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ సోమశేఖర రెడ్డి, ప్రముఖ ఎముకలు కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి సంయుక్తంగా నెలకొల్పిన నంద్యాల టేబుల్ టెన్నిస్ అకాడమీని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాలలో అనేక క్రీడలు నిరంతరం నిర్వహిస్తున్నారని తెలిపారు. వైద్యులు సోమశేఖర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డిలు టేబుల్ టెన్నిస్‌కు ప్రాచుర్యం కల్పించడానికి, విద్యార్థులు పాఠశాల సమయం తర్వాత ఆడుకోవడానికి అనువుగా ఈ అకాడమీ ప్రారంభించడం పట్ల అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ సహదేవుడు, ఐఎంఏ రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వెంకటరామిరెడ్డి, డైరెక్టర్ దినేష్ రెడ్డి, ఎస్‌డిఆర్ స్కూల్ చైర్మన్ కొండారెడ్డి, వైద్యులు పాల్గొన్నారు.